నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
ఆదివారం | ఫిబ్రవరి 11, 2024 | www.navatelangana.com

మామునూరులో డ్రిల్ నర్సరీ ప్రారంభం



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మామునూరు పోలీసు శిక్షణా కళాశాలలో డ్రిల్ నర్సరీని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రారంభించారు. శనివారం ఈ కార్యక్రమానికి పోలీసు కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబర్ కిషోర్‌ఝా మాట్లాడుతూ నర్సరీ డ్రిల్ ద్వారా ఔట్‌డోర్ శిక్షణలో ప్రావీణ్యం పొందడానికి దోహదపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో డిసిపి మురళీధర్, పోలీసు శిక్షణాకళాశాల ప్రిన్సిపాల్ ఇంజారపు పూజ, డిఎస్పీ వెంకటేశ్వర్‌రావు, అసిస్టెంట్ కమాండెంట్ బిక్షపతి, పాండునాయక్, సిడిఐలు చంద్రశేకర్, నవీన్, మహేష్, సిఎల్‌ఐలు నరేష్, అశోక్, రాజ్యలక్ష్మీ, ఏసిడిఐలు దశరథం, రాజేష్, సుధాకర్, ఎఎల్‌ఐలు దీపక్, సుధాకర్, దేవేందర్‌రెడ్డి, సమ్మిరెడ్డి, ఏఓ కల్పనారెడ్డి, మామునూరు ఎసిపి సతీష్‌బాబు, 4వ బెటాలియన్ అధికారులు డాక్టర్ సుధీర్, పిఆర్ఓ రామాచారి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీని సందర్శించిన సెంట్రల్ అధికారుల బృందం



నవతెలంగాణ-నర్సంపేట

పురపాలక సంఘ కార్యాలయాన్ని సెంట్రల్ సెక్రటేరియట్ అధికారులు సందర్శించారు. శనివారం సంఘం, అధ్యక్షతన మున్సిప ల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో చైర్పర్సన్ గుంటి రజనీ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. పట్టణంలో వివిధ అభివృద్ధి పనుల తీరుతెన్నులపై అడిగి తెలుసుకున్నారు. తదనంతరం మాదన్నపేట రోడ్డు స్మశాన వాటికలో నిర్మాణం చేసిన ఆఖరిమజిలీ ఆవాస భవనాన్ని సందర్శించారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎస్.వెంకటస్వామి, 12వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ మహబూబ్ పాషా, పీ.శాంతిస్వరూప్, ఏఈ ఎ.రజనీ, జేఏఓ బీ.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో ఆరు గ్యారెంటీలకు పెద్దపీట



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన ఓట్‌ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌కు నిధులు కేటాయించలేదు. 'పిఎం మిత్ర' పథకంలో భాగంగా అభివృద్ధి చేయనున్నట్లు ప్రస్తావించారు. పీఎంమిత్ర పథకం కేంద్ర ప్రభుత్వం పథకం. దీని కింద వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్ ఎంపికైంది. కేంద్ర, రాష్ట్రం తనవాటా కింద పార్క్ అభివృద్ధికి నిధులు కేటాయించాల్సి వుంది. యూనివర్సిటీలలో మౌళిక వసతుల కల్పనకు రూ.500కోట్లే కేటాయించారు. ఈ నిధులు సరిపోవు. కేటాయింపులు పెంచాల్సిన అవసరముంది. అద్దె భవనాల్లో వుంటున్న గురుకులాలకు సొంత భవన నిర్మాణాలకు నిధులు కేటాయించడంపట్ల హర్షం వ్యక్తమవుతుంది. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం 6గ్యారెంటీల అమలుకు అధిక ప్రాధాన్యత నిచ్చింది. ఇందుకు రూ.53,196 కోట్లు కేటాయించింది. గత ప్రభుత్వం గత ఏడాది రూ.2 లక్షల 90 వేల 396 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా, తాజాగా ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను రూ.2 లక్షల 75 వేల 891 కోట్లతో ప్రవేశపెట్టారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్‌ను 'పిఎంమిత్ర' పథకం కింద అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల మేరకు 6గ్యారెంటీల అమలుకు అధిక ప్రాధాన్యతనిచ్చింది. యూనివర్సిటీలలో సదుపాయాల కల్పనకు కేటాయించిన రూ.500 కోట్లు సరిపోవనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నా యి. గురుకులాల సొంతభవనాల నిర్మాణానికి నిధులు కేటాయించడం హర్షణీయం.ఎస్సీ, ఎస్టీ గురుకులాల సొంత భవనాల నిర్మాణానికి రూ.1,250 కోట్లు కేటాయించారు.

కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్ (కెఎంటిపి)

కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్ ప్రధాన మంత్రి మెగా టెక్స్‌టైల్స్ రీజియన్ అండ్ అప్పారెల్ పథకం కింద ఎంపికయ్యింది. దేశవ్యాప్తంగా 7 పార్క్‌లను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. కేంద్రం, రాష్ట్రం జాయింట్ వెంచర్‌గా ఏర్పడి నిధులు కేటాయించి ఈ పార్క్‌ను అభివృద్ధి చేయాల్సి వుంది. రాష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వం నిధులు కేటాయించలేదు. పిఎంమిత్ర పథకం కింద అభివృద్ధి చేస్తామని మాత్రమే స్పష్టం చేయడం గమనార్హం. ఈ పథకంలో భాగంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ)లను ఆహ్వానించనున్నారు. ఒక్కోపార్క్‌కు రూ.500కోట్ల మేరకు నిధులు వచ్చే అవకాశముందని తెలుస్తుంది.

పెరిగిన పీఆర్ , గ్రామీణాభివృద్ధి శాఖ నిధులు

మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు అధికంగా నిధులు కేటాయించారు. పంచాయతీరాజ్‌కు రూ.40,080 కోట్లు కేటాయించారు. గత ఏడాది ఈ శాఖకు రూ.31,426 కోట్లను మాత్రమే కేటాయించారు.రూ.8654 కోట్ల నిధులను అదనంగా కేటాయించడం గమనార్హం.

ఉమ్మడి వరంగల్‌కు 42 వేల ఇండ్లు

గృహ నిర్మాణానికి రూ.7,740 కోట్లు కేటాయించారు. ఇంటిస్థలం వున్న వారికి ఇల్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేయనున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12నియోజకవర్గాలకు 42 వేల ఇందిరమ్మ ఇండ్లను కేటాయించనున్నారు. నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేయనున్నట్లు బడ్జెట్‌లో ఆర్థిక శాఖ మంత్రి ప్రతిపాదించారు.

ఎస్టీల సంక్షేమానికి అధిక నిధులు

ఎస్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధికంగా నిధులు కేటాయించింది. ఎస్టీల సంక్షేమానికి బడ్జెట్‌లో రూ.13,013 కోట్లు కేటాయించారు. గతఏడాది రూ.3,965 కోట్లు కేటాయించారు. రూ.9,408 కోట్లు అదనంగా పెంచడం తో ములుగు, మహబూబాబాద్, వరంగల్, జనగామ జిల్లా ల్లోని గిరిజనులకు సంక్షేమపథకాలు అధికంగా అందనున్నాయి.

ఎస్సీల సంక్షేమానికి రూ.21,874 కోట్లు

- కేఎంటీపీకి నిధులు లేవు.. - పీఎం మిత్ర నిధులే దిక్కు..

ఎస్సీల సంక్షేమానికి రూ.21,874 కోట్లను కేటాయించారు. గత ఏడాది రూ.21,022 కోట్లను కేటాయించ గా, ఈసారి బడ్జెట్‌లో రూ.800 కోట్ల పైచిలుకు అదనంగా నిధులను పెంచారు.

నీటిపారుదలకు రూ.28,024 కోట్లు

నీటిపారుదల శాఖకు రూ.28 వేల 24 కోట్లను కేటాయించారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేయడానికి అధిక ప్రాధాన్యతనివ్వనున్నట్లు ప్రకటించడం ఉమ్మడి వరంగల్ జిల్లా రైతుల్లో హర్షం వ్యక్తమవుతుంది. దేవాదుల ప్రాజెక్టు రెండు, మూడో దశల్లో పలు ప్యాకేజీల కింద పనులు పెండింగ్‌లో వున్నాయి.

తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌కు రూ.500 కోట్లు

ప్రతి మండలంలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను నిర్మించనున్నట్లు ఇందుకు రూ.500 కోట్లు కేటాయించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 75 మండలాలుండడంతో 75 పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేసే అవకాశముంది.

రైతు భరోసా

రైతు భరోసా కింద రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ.15 వేలు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి విధివిధానాలను ప్రకటించాల్సి వుంది. గత ప్రభుత్వం రైతబంధు పథకాన్ని అమలు చేసి ఎకరాకు రూ.5 వేలు ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 వేలు ఇవ్వనుంది.

గృహజ్యోతికి రూ.2,418 కోట్లు

గృహజ్యోతి పథకానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.2,418 కోట్లు కేటాయించింది. ప్రతినెలా 200 యూనిట్లలోపు విద్యుత్‌ను వినియోగించుకునే వారికి ఉచితంగా విద్యుత్తునందించనున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 9 లక్షల 16 వేల 658 మంది వినియోగదారులు ఈ పథకం కింద లబ్ది పొందనున్నారు.

ఆర్టీసికి ప్రతినెలా రూ.300 కోట్లు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వెంటనే 'మహాలక్ష్మీ' పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేశారు. ఇప్పటి వరకు ఆర్టీసి వరంగల్ రీజియన్‌లోని 9డిపోలలో 1 కోటీ 10 లక్షల మంది ప్రయాణీకులు జీం టికెట్‌పై ప్రయాణించారు. ఆర్టీసి బస్సులో ప్రయాణిస్తున్న మహిళలకు జీరో టికెట్‌ను కండక్టర్లు ఇస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 9 ఆర్టీసి డిపోలున్నాయి. ప్రతి డిపోలో ఆక్యుపెన్సీ రేషియో పెరిగినట్లు ఆర్టీసి అధికారులు చెబుతున్నారు.

హామీల అమలు వేగవంతం చేయాలి : బొట్ల చక్రపాణి, సీపీఎం జిల్లా కార్యదర్శి, హనుమకొండ



సాగుచేయని, పడావుబడిన భూములకు, రియల్ ఎస్టేట్ భూములకు రైతుబంధు ఇవ్వబోమని ప్రభుత్వం స్పష్టం చేసింది. కౌలురైతులకు కూడా చేసిన వాగ్దానం మేరకు రైతుబంధు చెల్లిస్తామని చెప్పింది. వీటిని సీపీఐ (ఎం) స్వాగతిస్తున్నది. కౌలురైతులను గుర్తించేందుకు విధివిధానాలు కూడా వెంటనే రూపొందించటం అవసరం. రుణమాఫీ, మద్దతు ధరల నిర్ణయానికి తగిన విధివిధానాలు రూపొందిస్తున్నామన్నారు. తొందరలో జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ కోరింది. గురుకుల విద్యా సంస్థలకు శాశ్వత భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించారు. విద్యార్థుల భోజనం, తదితర సమస్యల పరిష్కారానికి తగిన నిధులు కూడా కేటాయించటం అవసరం.

ఆరు గ్యారంటీల అమలుకు నిర్దిష్టంగా రూ.53వేల కోట్లు కేటాయించారు. స్థూలంగా ప్రభుత్వ ప్రతిపాదనలు సానుకూల దిశలో ఉన్నాయి. రెగ్యులర్ బడ్జెట్ సమయానికి మరింత నిర్దిష్టంగా ప్రజానుకుల చర్యలకు పూనుకుంటారని సీపీఐ(ఎం) ఆశిస్తున్నది.

విద్యారంగానికి అధిక కేటాయింపులు : పెండెం రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి, టీఎస్ యూటీఎఫ్, హన్మకొండ



రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి రూ.21,389 కోట్లు కేటాయించడం హర్షణీయం. బడ్జెట్‌లో పిఆర్సీని ప్రస్తావించ లేదు. ఆరు నెలల్లోనే పిఆర్సీ అమలు చేస్తామని ఎన్నికల్లో హామినిచ్చారు. బడ్జెట్‌లో పీఆర్సీ ఊసే లేదు. ప్రతి మండలానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తాననడం అభినందనీయం. గురుకులాల భవనాలకు నిధులను కేటాయించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో పీఆర్సీని అమలు చేయాలి.

యూనివర్సిటీల నిధులు పెంచాలి : టి.శ్రీనివాస రావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

యూనివర్సిటీలలో మౌళిక వసతుల కల్పనకు రూ.500 కోట్లే కేటాయించారు. ఈ నిధులు సరిపోవు. ప్రతి యూనివర్సిటీకి రూ.500 కోట్ల నిధులు కేటాయించాలి. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు గత ప్రభుత్వం ప్రతియేటా రూ.300 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి విస్మరించారని, కాంగ్రెస్ ప్రభుత్వమైనా దీన్ని పాటించాలి. పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి చర్యలు తీసుకోవాలి. ఖాళీగా వున్న పోస్టుల భర్తీకి సత్వరమే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలి.

విద్యా విధానంలో సమూల మార్పులు చేయాలి

- గవర్నర్ తమిళసైని కలిసిన ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్



నవతెలంగాణ-హన్మకొండ/హసన్‌పర్తి

ప్రస్తుత విద్యావిధానంలో సమూలమార్పులు చేయాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళసైని కలసి ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ తిరుపతి రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం తిరుపతిరెడ్డి గవర్నర్, గవర్నర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ సురేంద్ర మోహన్‌లను రాజ్ భవన్‌లో కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ 'నేటి విద్యా విధానం- సమూల మార్పులు' అనే అంశం పై నివేదికను గవర్నర్‌కు అందజేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం భారతదేశంలో చదువులకు, ఉద్యోగ నైపుణ్యాలకు మధ్య సంబంధం ఉండడం లేదని, ప్రతిపది మందిలో ఒకరికి ఉద్యోగ నైపుణ్యాలు ఉంటున్నాయని, ఎప్పుడో కాలం చెల్లిన నాటి ఉద్యోగాలకు తగ్గట్టు విద్యాబోధన ఉండడమే ఈ సమస్యకు ప్రధాన కారణమని తెలుపుతూ విద్యార్థులకు విద్యతో పాటు వత్తి నైపుణ్యాలను కూడా అందించాలని గవర్నర్ ను కోరమని తెలిపారు. సామాజిక, భావోద్వేగ అభివృద్ధితో పాటు బతికేందుకు అనువైన సంపూర్ణమైన చదువు ప్రస్తుత విద్యా విధానంలో అవసరమని, బోధన పద్ధతులతో పాటు, నిర్మాణాత్మక బోధనా అంశాల్లో కూడా మార్పులు చేయాలని సూచించారు. కాలం చెల్లిన విద్యా విధానాలను వదిలేసి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అధునాతన కోర్సులను పాఠశాల స్థాయి నుంచే విద్యా విధానంలో జోడించాలని తెలిపారు. గవర్నర్ డాక్టర్ తమిళ్‌సై సౌందర్ రాజన్ స్పందిస్తూ ఎంతో అనుభవం ఉన్నటువంటి విద్యావేత్తలు, మేధావుల సలహాలను ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు తీసుకొని మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా విద్యా విధానంలో ఎప్పటికప్పుడు సమూల మార్పులు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెఎస్‌ఆర్ పబ్లిషర్స్ అధినేత డాక్టర్ కేఎస్‌ఆర్.శ్రీనివాస్, విద్యా సంస్థల ప్రముఖులు సాంబయ్య, రవీంద్ర పాల్గొన్నారు.

మహాలక్ష్మీ పథకం సర్వే పరిశీలన



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం, వడ్లకొండ గ్రామాల్లో శనివారం మహాలక్ష్మి స్కీం సర్వేను జెడ్పీ సీఈ వో రాంరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్యాస్‌సబ్సిడీ కోసం దరఖాస్తు చేసిన వారి వివరాలతో పాటు, గ్యాస్ కనెక్షన్ నెంబరు, గ్యాస్ కంపెనీపేరును యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం పర్వ తగిరిలోని శాఖ గ్రంథాలయాన్ని సందర్శించి జీపికొత్త బిల్డింగ్‌లోకి మార్చాలని ఎంపీడీవో సంతోష్ కుమార్ కు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుశీల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రఘు తదితరులు పాల్గొన్నారు.

కొండాపురంకు బస్సు సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-నల్లబెల్లి



మండలంలోని ఆసరవెల్లి నుండి కొండాపురం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని సిపి ఎం మండల నాయకుడు కడియాల మనోహర్ అన్నారు. మండలం లోని ఆసరవెల్లి గ్రామానికి బస్సు సౌకర్యం ఉన్నప్పటికీ ఆ గ్రామం నుండి కొండాపురం బస్సులు వెళ్లడం చాలాకష్టంగా ఉండేది ప్రస్తుతం రోడ్డు నిర్మాణం చేపట్టినప్పటికీ బస్సు సౌకర్యం కల్పించాలని నాయకులు పలుమార్లు ఆర్టీసీ అధికారులకు తెలిపినప్పటికీ కొండాపురం దారిలో వి ద్యుత్ లైన్లుఅడ్డుగా ఉండడంతో బస్ సర్వీసు అందివ్వడం లేదని అధికారులు తెలుపగా శనివారం కొండాపురం గ్రామం యువకులు, మండలంలోని రుద్రగూడెం సీపీఎం నాయకులు, విద్యుత్ అధికారులు, విద్యార్థులు కలిసి విద్యుత్ లైన్లను మరమ్మత్తు చేసి వాహనాలకు తగలకుండా పైకి సరి చేయడం జరిగింది. ప్రజల అవసరాల నిమిత్తం బస్సురవాణా సౌకర్యం కొండాపురం గ్రామానికి కల్పించాలని కోరుకుంటున్నామని సిపిఎం నాయకులు మనోహర్ అన్నారు. ఈ కార్యక్రమంలో గువ్వరాజు,శివ, రాజేష్, బొమ్మెర శివ కుమార్, విద్యుత్ అధికారులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్‌ల అప్పగింత

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని పెంబర్తికి చెందిన ఇల్లందుల మహెం దర్, హసన్‌పర్తికి చెందిన కొండ శివరాంప్రసాద్‌లు తమ సెల్‌ఫోన్‌లు పోగొట్టుకొని పోలీసులను ఆశ్రయించారు. వారు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి తిరిగి వారికి అప్పగించారు. సెల్‌ఫోన్ రికవరీలో ప్రతిభకనబర్చిన ఎస్సై రాజు, టెక్‌టీం సోమన్నలను ఇన్‌స్పెక్టర్ సురేష్ అభినందించారు.

గ్యాస్ సిలెండర్ సమాచార నమోదులో పారదర్శకత అవసరం

- జీడబ్ల్యుఎంసీ ఇంచార్జీ కమిషనర్ రాధికగుప్తా



నవతెలంగాణ-వరంగల్

గ్యాస్ సిలెండర్ సంబంధిత సమాచార నమోదులో పారదర్శకత అవసరం అని బల్దియా ఇంచార్జ్ కమిషనర్ రాధికాగుప్తా పేర్కొన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో ఇంజనీరింగ్, శానిటేషన్, మెప్మా, అంగన్వాడీ సిబ్బందితో అభయ హస్తం గ్యారెంటీ పథకాల అమలులో భాగంగా ప్రభుత్వం లబ్దిదారులకు గృహలక్ష్మీపథకంలో భాగంగా రూ.500లకే సబ్సిడీ గ్యాస్ సిలెండర్‌లు అందజేయడానికి సంకల్పించిన తరుణంలో సంబంధిత సమాచార నమోదు ఒకేరోజులో పూర్తిచేయాలన్న ప్రభుత్వ ఆదేశాల నేపథ్యంలో ఏర్పాటు చేసిన సమావేశం లో ఇంచార్జీ కమీషనర్ పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జీ కమీషనర్ మాట్లాడుతూ బల్దియా వ్యాప్తంగా 66 డివిజన్ లలో 40 వేల దరఖాస్తు లకు చెందిన గ్యాస్‌సిలెండర్‌ల సమాచారం అస్పష్టంగా ఉందని అట్టి సమాచారాన్ని సరిచేయడానికి ఒకే రోజులో యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని,సమాచార నమోదులో ఆర్ పిలు, అంగన్వాడీలు నిబద్ధత పాటించాలని,రేషన్ కార్డ్ ప్రామాణికంగా గ్యాస్ కంజ్యూమర్ నంబర్,ఏజెన్సీ పేరు మాత్రమే నమోదు చేయాలని,క్షేత్ర స్థాయి లో ఇంజనీరింగ్ అధికారులు సూపర్ విజన్ చేస్తారని, సమాచార నమోదులో ఏమైనా సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని, ఆర్‌పిలు అంగన్వాడీ లు జవాన్లు అధికారులు సమన్వయంతో పనిచేసి లక్ష్యాన్ని సాధిస్తారని ఇంచార్జీ కమీషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్, సీఎం హెచ్ఓ డాక్టర్ రాజేష్, డిప్యూటీ కమిషనర్ లు రవీందర్, కష్టారెడ్డి, టీపీఆర్ఓ రాజేష్ కుమార్, టీఎంసీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ

పారిశుద్ధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ అవసరం అని బల్దియా ఇన్చార్జి కమిషనర్, వరంగల్ అదన పు కలెక్టర్ రాధికగుప్తా అన్నారు. శనివారం బల్ది యా ప్రధాన కార్యాలయంలో శానిటేషన్ అధికారు లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్చార్జి కమిష నర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించడానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా బల్దియా వ్యాప్తంగా నిర్వహిస్తున్న శానిటేషన్ విధానాలను ముఖ్య ఆరోగ్యాధికారి ఇన్చార్జి కమిషనర్‌కు వివరించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ రాబోవు 10 రోజుల్లో సానిటేషన్‌ను పక్కాగా నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ప్రతిరోజుకనీసం రెండువార్డుల్లో శానిటేషన్ క్షేత్ర స్థాయి పరిశీలనతో పాటు పన్నుల పురోగతి, నీటి సరఫరా తీరును కూడా పరిశీలిస్తానని, రాబోవు 10 రోజుల్లో కనీసం 30 డివిజన్ లలో పర్యటనలు పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.

మేడారం జాతర శానిటేషన్ నిర్వహణకు బల్దియా నుండి పారిశుధ్య సిబ్బందిని పంపించడం జరుగు తుందని,50 ఏళ్ల పై బడిన సిబ్బందికి మినహాయింపుతో పాటు ఆరోగ్య సంబంధ సమస్యలు ఉన్న సిబ్బం దిని తీసుకు వెళ్లవద్దని అధికారులకు సూచించారు. ఈ సమావేశం లో అదనపు కమి షనర్లు అనిసుర్ రషీద్, రవీందర్, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సానిటరీ సూపర్‌వైజర్లు సాంబయ్య, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

గుడిసెవాసులందరికీ పట్టాలు ఇవ్వాలి

- సీపీఎం కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి బషీర్



నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకున్న వారందరికీ పట్టాలు ఇవ్వాలని సీపీఎం కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి మహమ్మద్ బషీర్ అహ్మద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంహెచ్ నగర్-2 భూ పోరాటం ఆధ్వర్యంలో శనివారం కాశిబుగ్గలోని చిల్డ్రన్ పార్క్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన బషీర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో పేదలకు తలదాచుకోవడానికి సరైన గూడు లేక కిరాయి కట్టలేని పరిస్థితుల్లో చెట్ల క్రింద బ్రిడ్జిల క్రింద నివసిస్తున్న అనేకమంది పేద ప్రజలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారని, అలాంటి వారందరికీ ప్రభుత్వమే పట్టాలిచ్చి పక్కగృహాలు నిర్మించి ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ప్రజల సమస్యలపై కార్మికుల కష్టజీవుల రైతన్నల సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న ప్రజల మన్నలను పొందుతున్న సిపిఎం పార్టీ ప్రజా ఉద్యమాలను బలపరచవలసిన అవసరం ప్రజలకు ఉందన్నారు. అందులో భాగంగా కాశిబుగ్గ ఏరియా యంహెచ్ నగర్-2 ప్రాంతంలోని అనేక ఉద్యమాలు భూపోరాట సమస్యలపై కార్యక్రమాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ , కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల భాగస్వామ్యంతో ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు, మోడీ మతతత్వం పేరుతో ప్రజల్లో విద్వేషాలను రెచ్చగొడుతూ కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను కట్టబెట్టి ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని అన్నారు. ప్రజలు చైతన్యవంతులై బిజెపి మనువాద సిద్ధాంతాన్ని మట్టుబెట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాదాసి వీరభద్రం, పెండెల శ్రీనివాస్, తరాల శంకర్, యండి నజీర్, స్రవంతి, సమ్ము, మమత, ఆమని, సరస్వతి, రమేష్ నరసింహ, విజయ్, కుమార్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ



గ్రేటర్ వరంగల్ మూడవ డివిజన్ పైడిపల్లికి చెందిన జన్ను ముత్తమ్మ (80) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం కాంగ్రెస్ నాయకుడు జన్ను అరుణాకర్ బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందించారు. ఈసందర్భంగా అరుణాకర్ మాట్లాడుతూ ముత్తమ్మ కుటుంబ ఆర్థిక పరిస్థితిని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వపరంగా సహాయం అందేలా కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ మండల అధ్యక్షుడు జన్ను సుధాకర్, నాయకులు ప్రసాద్, యుగేందర్, బాబు, ఎల్. శ్రీను, జె.శ్రీను, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సార్ యూనివర్సిటీలో మోడల్ యునైటెడ్ నేషన్-2024



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని అనంతసాగర్ ఎస్సా ర్ విశ్వవిద్యాలయంలో మోడల్ యునై టెడ్ నేషన్-2024 మూడు రోజుల కార్యక్రమం రెండవ రోజు శనివారం కొన సాగింది. ఈ సందర్భంగా శనివారం వివి ధ దేశాల ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యా ర్థులు తమ తమ దేశాల సమస్యలు, అభి వృద్ధి గురించి చర్చించారు. ఎస్సార్ విద్యా ర్థులు తమ దేశంలోని శాంతి భద్రతలపై వారు అవలంబించే విదివిధానాల గురిం చి వివరించారు.

హెచ్‌ఆర్ కౌన్సిల్ విద్యా ర్థులు మానవ హక్కులు వాటి ప్రాముఖ్యత, జీఏ విద్యార్థులు తమ దేశ ఆర్థిక, వాణిజ్య వ్యాపార పురోగతికి వారు అవలంభించే సంస్కరణలు, డబ్ల్యుహెచ్‌ఓలోని విద్యార్థులు ఆరోగ్య సమస్యల పట్ల వారు తీసుకునే జాగ్రత్తల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్‌వీ ఎంయూఎన్ కార్యక్రమం కన్వీనర్ ఎండీ.సల్లావుద్దీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఐని కలిసిన నేతలు



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌లో సీఐగా బాధ్యతలను స్వీకరించిన ఆర్ సంతోష్‌ను శనివారం హౌజుబుజుర్గు గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ ఖాసీం, ప్రధానకార్యదర్శి దామేర రాజు, ఉప అధ్యక్షులు సయ్యద్ బషీర్, యూత్ అధ్యక్షులు సయ్యద్ షరీఫ్, నాయకులు సయ్యద్ సలీం తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
ఆదివారం | ఫిబ్రవరి 11, 2024 | www.navatelangana.com

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసీపీ

నవతెలంగాణ-దామెర



దామెర పోలీస్ స్టేషన్‌ను పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ శనివారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్లో వివిధ కేసులకు సంబంధించిన రికార్డులను, భద్రతాపరంగా స్టేషన్ పరిసర ప్రాంతాలను సైతం పరిశీలించారు. సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏసీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా అండగా ఉంటూ వారికి ధైర్యం కల్పించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించేవారిపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. శాంతి భద్రతలను కాపాడాలన్నారు. మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర నేపథ్యంలో జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఐ మల్లేష్, ఎస్సై కొంక అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

చేనేత బకాయలు చెల్లించాలని మంత్రికి వినతి

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట చేనేత సహకార సంఘానికి రావలసిన పెండింగ్ బకాయిలను ఇప్పించాలని, సంఘంలో నిల్వఉన్న చేనేత వస్త్రాలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని చేనేత సొసైటీ పాలకవర్గ సభ్యులు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో మినిస్టర్ క్వార్టర్స్‌లో వ్యవసాయ, సహకార, చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మామిడి శంకర్ లింగం మాట్లాడుతూ చేనేత వస్త్రాలను ప్రభుత్వం తరఫున కొనుగోలు చేయాలని, కార్మికులకు ఉపాధి కల్పించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు దృష్టికి తీసుకెళ్లడంతో, ఎమ్మెల్యే స్పందించి ఆయన సమక్షంలో సంబంధిత శాఖ మంత్రిని కల్పించగా తమ సమస్యలు విన్నవించుకున్నట్లు తెలిపారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి పెండింగ్ బకాయిలను చెల్లిస్తామని, చేనేత వస్త్రాలను కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిందం రవి, బూర లక్ష్మీనారాయణ, బాసాని సాంబయ్య, దిడ్డి ప్రభాకర్, మేనేజర్ రామకృష్ణ పాల్గొన్నారు.

పీవీకి భారత రత్న ప్రకటించడం హర్షణీయం

నవతెలంగాణ-హన్మకొండ



తెలంగాణ ముద్దు బిడ్డ, బహు భాషాకోవిదుడు, తొలి తెలుగు ప్రధాని పీవీ.నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడం పట్ల బీకేఎంయూ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు హర్షం ప్రకటించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా హైదరాబాద్ సంస్థానం లో స్వాతంత్ర్య పోరాటంలో వారు నిర్వహించిన పాత్ర మరువరానిది. ఉమ్మడిరాష్ట్ర ముఖ్యమంత్రిగా భూ సంస్కరణల చట్టాన్ని తెచ్చి భూస్వాముల కన్నెర్రకు గురైనా లక్షలాది ఎకరాల భూస్వాముల మిగులుభూములు పేదలకు పంపిణీ చేయటంతోపాటు 1000 ఎకరాల తమ సొంత భూములనుపేదలకు పంచి ఆదర్శప్రాయుడిగా నిలిచారన్నారు. తొలి తెలుగు ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించి దేశ ప్రతిష్టను ఇనుమడింపచేశారు. ప్రజలందరికీ ఉచిత విద్య, వైద్య సేవలు అందించాలని, ఆనందమయమైన వ్యవస్థను ఆయన ఆకాంక్షించారని నేటి పాలకులు వారిని ఆదర్శంగా తీసుకుని పాలన కొనసాగించాలన్నారు. అదేవిధంగా ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్‌కు భారత రత్న ప్రకటించడం పట్ల వెంకట్రాములు హర్షం వ్యక్తం చేశారు. భారత వ్యవసాయ రంగంలో హరిత విప్లవానికి బాటలు వేసి, నూతన వండడాలు సృష్టితో ఆహార ధాన్యాల కొరతను అధిగమించేలా వారు చేసిన కృషి శ్లాఘనీయం. కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించి చేతులు దులుపుకుంటే సరిపోదని స్వామినాథన్ కమిషన్ చేసిన ముఖ్యమైన సిఫారసుల్లో ఒకటైన రైతు పండించిన పంటకు ఉత్పత్తి ఖర్చుకు 50శాతం అదనంగా కలిపి మద్దతు ధరలను నిర్ణయించి అమలు చేస్తే రైతుల సమస్యలు పరిష్కారమవుతాయని అందుకు తగినచర్యలు చేపట్టాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు.

ఇన్‌స్పైర్ అవార్డుకు డిస్నీల్యాండ్ విద్యార్థి

నవతెలంగాణ-దామెర



మండలంలోని ఓగులాపూర్ లోని డిస్నీ లాండ్ ఈ టెక్నో పాఠశాలలో పదవతరగతి చదువుతున్న జంగా మణిసంకల్ప్ ఇటీవల జిల్లా స్థాయిలో ఇన్‌స్పైర్ ఎగ్జిబిషన్ ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ అవార్డుకు ఎంపిక కావడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ బి.శోభారాణి డైరెక్టర్లు డి.రాకేష్ భాను, డి.దినేష్ చందర్‌లు హర్షం వ్యక్తం చేశారు. 'హైడ్రాలిక్ స్టాండ్స్ టూ టూవీలర్స్' అనే అంశంపై ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు సైడ్ స్టాండ్స్ తీయకుండా ప్రయాణించినప్పుడు ప్రమాదాలకు గురికాకుండా నివారణ చర్యల గురించి ఉత్తమ ప్రదర్శన ఇవ్వడంతో అవార్డుకు ఎంపిక కావడంతో పాఠశాల ముఖ్య సలహాదారులు డి.మల్లయ్య, డి.సదయ్య అభినందించారు. వీరికి శిక్షణ ఇచ్చిన సైన్స్ ఉపాధ్యాయులు శివాజీ, రాజు రెడ్డి,ప్రసాద్, సురేష్ బాబు, రవికుమార్, జయలక్ష్మి పాఠశాల యజమాన్యం ప్రశంసించారు.

విద్యకు ప్రాధాన్యతనివ్వని రాష్ట్ర బడ్జెట్

నవతెలంగాణ-హన్మకొండ



శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్రబడ్జెట్లో విద్యకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం బాధాకరమని టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్ అన్నారు. బడ్జెట్‌పై టిపిటిఎఫ్ కార్యాలయంలో భోగేశ్వర్ మాట్లాడుతూ మొత్తం రాష్ట్ర బడ్జెట్ 2,75,891 కోట్లలో విద్యకు 21,389 కోట్లు కేవలం 7.75 శాతం బడ్జెట్ మాత్రమే కేటాయించడం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయడమే అన్నారు. 2023-24లో విద్యకు కేటాయింపులు.19.093 కోట్లు అయితే మొత్తం బడ్జెట్.2,90,396 కోట్లు 6.5 శాతం కాగా కాంగ్రెస్ మేనిఫెస్టోలో15శాతం కేటాయిస్తామని హామీ ఇచ్చారని. అందులో సగం మాత్రమే కేటాయించారని అన్నారు. రాష్ట్రంలో 26 వేల ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, మరుగుదొడ్ల నిర్వహణ గురించి ప్రస్తావన లేకుండా రాబోయే ఇంటర్నేషనల్ స్కూళ్లకు 500 కోట్లు కేటాయించడం శోచనీయమన్నారు. అభివృద్ధికి రూ.3వేల కోట్లు కోరగా కేవలం రూ.500 కోట్లు కేటాయించడంతో ఈ ప్రభుత్వం కూడా గత సర్కార్ కన్న అధ్వానంగా .విద్యా రంగానికి ఆశించిన నిధులు కేటాయించక పోవడం నిరాశకు గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్డీయే కూటమితో ఎన్నికలకు వెళతాం ఆర్పీఐ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఎన్డీయే కూటమితో కలిసి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్పీఐ-అథవాలే) పని చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవికుమార్ అన్నారు. హనుమకొండ లోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ దఫా రాష్ట్రంలోని అన్ని ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తామన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిని త్వరలో తమ పార్టీ ముఖ్య నేతలు కలిసి సీట్ల సర్దుబాటుపై చర్చిస్తారని వెల్లడించారు. ఈనెల 12న కేంద్ర సహాయ మంత్రి రాందాస్ అథవాలే హైదరాబాద్లో పర్యటిస్తారని వివరించారు. పార్టీ జాతీయ కార్యదర్శి పేరం నాగేశ్వర్‌రావుగౌడ్ మాట్లాడుతూ ఎన్డీయే కూటమి గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు. తమ పార్టీ సభ్యత్వ నమోదు కార్య క్రమాన్ని వేగవంతం చేస్తామన్నారు.

ఈ సమావేశంలో పార్టీ జాతీయ కమిటీ సభ్యుడు శివరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్న ప్రసాద్, మహిళా అధ్యక్షురాలు స్నేహలత, ఉపాధ్యక్షులు డేవిడ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి డాటా సేకరణను తనిఖీ

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని కొత్తగట్టు సింగారం, తహరాపూర్ గ్రామాలలో మహాలక్ష్మి పథకంపై అధికారులు చేపడుతున్న డాటా సేకరణ విధానాన్ని శనివారం మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్ సందర్శించి పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను కంప్యూటర్ ఆపరేటర్లతో ఆన్లైన్లో వివరాలను పొందుపరిచామని, మహాలక్ష్మి పథకంలో మండలంలోని 24 జీపీల్లో 5వేల మంది గ్యాస్ వివరాల నమోదు చేయాల్సిన జాబితా రాగా వివరాలు సేకరి స్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామస్పెషల్ ఆఫీసర్, ఏవో గంగాజమున, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

విద్యార్థులు పరిశోధనాత్మక ప్రయోగాలు చేయాలి

- రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బీ.వినోద్‌కుమార్
- ఎస్వీఎస్‌లో అట్టహాసంగా ప్రారంభమైన స్ప్రింగ్ ఫైర్ - 24





నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

విద్యార్థులు పరిశోధనాత్మక ప్రయోగాలు నిర్వహించి భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా టెక్నాలజీని రూపొందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. శనివారం ఎస్వీఎస్ కళాశాల హనుమకొండ రామారం విద్యాసంస్థ ల ఆధ్వర్యంలో స్ప్రింగ్‌ఫైర్-24 కార్యక్రమం విద్యాసంస్థల చైర్మన్ ఎర్రబెల్లి తిరుమల్‌రావు అధ్యక్షతన నిర్వహించగా వినోద్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన 48 ప్రాజెక్ట్స్‌ను ఆసక్తిగా తిలకిస్తూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉవ్వెత్తున ఎగిసి పడుతున్న తెలంగాణ ఉద్యమానికి విద్యార్థులు ఊపిరి పోశారన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో భవిష్యత్తు తరాలకు అధునాతన టెక్నాలజీని అందించేందుకు విద్యార్థులలో ఉన్న సజనాత్మకతను వెలికితీయాలన్నారు. తెలంగాణ రాక ముందు రైతుల ఆత్మహత్యలు, అమాయక యువకుల ఎన్‌కౌంటర్లు, బీడువారిన నేలలు దర్శనమిచ్చేవి కానీ ఉద్యమనేత ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్న తెలంగాణకు తొలి ముఖ్యమంత్రి అయినా తరువాత రాష్ట్రం సుభిక్షంగా మారిందని ఆనందం వ్యక్తం చేశారు.

నేటి యువత రాజకీయాలంటే విముఖతగా ఉందని కానీ విద్యార్థిదశ నుండి యువత రాజకీయాలను అలవర్చుకోవాలని ఆయన సూచించారు.

ఎస్వీఎస్ విద్యాసంస్థల చైర్మన్ ఎర్రబెల్లి తిరుమల్‌రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సజనాత్మకతను బయటికి తీసే అందుకే స్ప్రింగ్ ఫైర్ లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పూర్వ విద్యార్థులు ఇప్పటి విద్యార్థుల కృషితోనే కళాశాలకు నాయక్ ఏ గ్రేడ్ లభించడమే కాకుండా యుజిసి అటానమస్ లభించిందని హర్షం వ్యక్తం చేశారు. అత్యాధునిక హంగులతో కన్వెన్షన్ హాల్లో ప్రారంభమైన స్ప్రింగ్ ఫైర్ లో 24 విభాగాల్లో 3500 మంది రిజిస్ట్రేషన్ చేయించుకోగా వివిధ డిపార్ట్‌మెంట్లలోని విద్యార్థులు ప్రాజెక్టులు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ విద్యాసంస్థల కో ఫౌండర్ డాక్టర్ ఎర్రబెల్లి సువర్ణ, స్కిల్ స్టోర్క్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ అనుప్, డాక్టర్ హర్షిని, ప్రతిమ హాస్పటల్ సెక్రటరీ డాక్టర్ ప్రతీక్, ఇవిరావు విద్యాసంస్థల ప్రిన్సిపల్, డైరెక్టర్స్, డీన్‌లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయిస్తున్న దుకాణాలు సీజ్





నవతెలంగాణ-వరంగల్

వరంగల్ పరిధిలోని పిన్నవారి వీధి, ఓల్డ్ బీట్ బజార్ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా సింగిల్ యుజ్‌ప్లాస్టిక్ విక్రయిస్తున్న 8దుకాణాలపై బల్దియాకు చెందిన అధికారులు, సిబ్బంది శనివారం ఆకస్మిక దాడులు నిర్వహించి ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకొని ప్లాస్టిక్ విక్రయిస్తున్న విక్రయదారుల కు రూ.1.03 లక్షల జరిమాన విధించి ఆ దుకాణాలను సీజ్ చేసి ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డాక్టర్ రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా సీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ నగరాన్ని ఇప్పటికే ప్లాస్టిక్ ఫ్రీనగరంగా ప్రకటించడం జరిగిందని ఈ నేపథ్యంలో బల్దియావ్యాప్తంగా ఉన్న ప్లాస్టిక్ దుకాణదారులతో గతంలో సమావేశం ఏర్పాటు చేసి సింగల్ యూజ్ ప్లాస్టిక్‌ను విక్రయించవద్దని సూచించినప్పటికీ కొంతమంది సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి రావడంతో దాడులు నిర్వహించి దుకాణాలను సీజ్ చేశామన్నారు. భవిష్యత్తులో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్ వైజర్లు సాంబయ్య, నరేందర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

పీటీ చెల్లించిన బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్

వరంగల్ పరిధి జక్కలొద్ది లో గల బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్ యాజమాన్యం వారు బల్దియా కు చెల్లించాల్సిన ఆస్తి పన్ను రూ.9,63,214 చెక్ ను ఇంచార్జీ కమీషనర్ రాధికాగుప్తాకు అందజేశారు. ఈ సందర్భం గా ఇంచార్జీ కమీషనర్ పన్ను చెల్లించి న సదరు యాజమాన్యాన్ని అభినందిస్తూ వీరిని స్ఫూర్తిగా తీసుకొని నగరపరిధిలో వివిధ వ్యాపా ర, వాణిజ్య, గృహ యజమానులు బల్దియా కు చెల్లించాల్సిన ఆస్తి, నీటి పన్నులు, బకాయిలు వెంటనే చెల్లించి జిడబ్ల్యూఎంసీ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, ఆర్వో శ్రీనివాస్, ఆర్ఐ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాల పూర్వ విద్యార్థి పీవీకి భారతరత్న



నవతెలంగాణ-సుబేదారి

భారతదేశ ఆర్థిక సంస్కరణల పితామహుడు, మాజీ ప్రధాని పాములపర్తి నరసింహారావు(పీవీ) కి భారతరత్న రావడం వరంగల్ జిల్లాకు ఎంతో గర్వ కారణమని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించినందుకుగాను శనివారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పీవీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి అతని చారిత్రిక గొప్పతనాన్ని వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పీవీ నరసింహారావు ఆర్ట్స్ కళాశాల పూర్వవిద్యార్థి అని చెప్పడానికి ఎంతో గర్వంగా ఉందని, రాజకీయాల్లో నిరాడంబరత, నిబద్ధత గల వ్యక్తి గల పివికి భారతరత్న రావడం ఆనందించదగిన విషయమన్నారు. భారతదేశం ఆర్థికంగా ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్న సమయంలో దేశంలో ఆర్థిక సరళీకరణ విధానాలను ప్రవేశపెట్టి నేడు అత్యంత స్థాయితీసుకు రాగలిగిన వ్యక్తుల్లో పివి మొదటి వ్యక్తి అని ఆయనఅన్నారు. కళాశాల పూర్వ విద్యార్థిగా గౌరవించుకోవడం కళాశాలలోని ప్రతి వ్యక్తి గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య హనుమంతు, సహాయక రిజిస్టర్ సరళ దేవి, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-వరంగల్



దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఈ నెల 16న హైదరాబాద్ డీహెచ్ నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర కార్యాలయం ఎదుట నిర్వహించనున్న సమ్మెను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా పిలుపునిచ్చారు. వరంగల్ డీఎంహెచ్ఓ కార్యాలయంలో డీ ఐఓ డాక్టర్ ఐ.ప్రకాష్‌కు శనివారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు రెండు నెలల వేతనాలు డిసెంబర్, జనవరి వేతనాలు చెల్లించాలని ఆయన ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ విద్యాసాగర్ రెడ్డి, మెరుగు అనిల్ కుమార్, నుర సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు కౌన్సిలింగ్

నవతెలంగాణ-ఆత్మకూరు



రానున్న మేడారం జాతర, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా శనివారం ఆత్మకూరు నూతన సీఐ సంతోష్ రౌడీ షీటర్లతో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సంతోష్ మాట్లాడుతూ ఈనెల చివరి వారంలో నిర్వహించనున్న మేడారం జాతర, పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్నందున రౌడీ షీటర్లను పోలీస్‌స్టేషన్ పిలిపించుకొని అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరిస్తూ సత్ప్రవర్తనతో ఉండాలని తెలియజేశారు.

ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపికి అభినందనలు

నవతెలంగాణ-హసన్‌పర్తి



హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్‌గా పని చేసిన తుమ్మ గోపి ఇటీవలే విడుదల చేసిన బదిలీ ఉత్తర్వుల్లో మట్టెవాడ పోలీసు స్టేషన్‌కు వెళ్లగా మిల్స్ కాలనీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన సురేష్ హసన్‌పర్తికి బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలో బదిలీపై వెళుతున్న ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపిని హసన్‌పర్తి ఎస్సైలు రాజుకుమార్, కందాల అశోక్‌లు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తాను పనిచేసిన కాలం పూర్తి సహాయసహకారాలు అందించిన పోలీసు సిబ్బందికి, రాజకీయ నాయకులకు, ప్రజాప్రతినిధులకు, విద్యా, వాణిజ్య, వ్యాపారవేత్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన ఆర్బిట్ విద్యార్థి

నవతెలంగాణ-హసన్‌పర్తి



మండలంలోని ఎల్లాపూర్ శివారు ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్ పాఠశాల విద్యార్థి సీహెచ్.సాయిచరణ్‌రెడ్డి జిల్లా స్థాయి ఆన్‌లైన్ ఇన్‌స్పైర్ వైజ్ఞానిక ప్రదర్శనలో అత్యంత ప్రతిభను కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్‌రెడ్డి తెలిపారు. పాఠశాలలో జరిగిన విద్యార్థి అభినందన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన 10 ప్రాజెక్టులు మాత్రమే రాష్ట్ర స్థాయికి ఎంపికకాగా ఇందులో ఆర్బిట్ పాఠశాలకు చెందిన సీహెచ్. సాయి చరణ్ ప్రదర్శించిన వ్యర్థ పదార్థాల తాత్కాలిక మిశ్రమంతో తారు రోడ్డు తయారీ విధానం ప్రాజెక్టు రాష్ట్ర స్థాయికి ఎంపికకావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సీహెచ్.హరికరెడ్డి, సైన్స్ విభాగానికి చెందిన ఉపాధ్యాయులు శ్రీకాంత్, శశికుమార్, రూపాదేవి, శ్వేత, రాజుకుమార్‌లు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి సెలవుదినంగా ప్రకటించడం హర్షణీయం

నవతెలంగాణ-హన్మకొండ

సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి గిరిజన సంఘాల ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. శనివారం హనుమకొండలోని ఏకశిలాపార్కు నాయక్ విగ్రహం కూడలిలో ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు లావుడియా రవినాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ జయంతి ఫిబ్రవరి 15న ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించడంపట్ల గిరిజన సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పోరిక ఈశ్వర్ నాయక్ పాల్గొని తెలంగాణలో సుమారు 10శాతం జనాభా కలిగినటువంటి లంబాడ జాతి,యొక్క ఆరాధ్య దైవం శ్రీసేవాలాల్ మహారాజ్ జయంతి రోజును ప్రభుత్వం ఐచ్ఛిక సెలవుదినంగా కాకుండా సాధారణ సెలవుదినం ప్రకటించాలన్నారు. సోమవారం జరిగే అసెంబ్లీ సమావేశంలో సంపూర్ణ సెలవు దినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బానోత్ నవీన్ నాయక్, జైసింగ్ రాథోడ్ ట్రైబల్ జాక్ ఈశ్వర్ సింగ్‌నాయక్, లావుడియా రాజేష్‌నాయక్, సమ్మయ్య రాథోడ్, సునీల్‌నాయక్, వెంకట్‌నాయక్, తిరుపతి, దేవేందర్, పరమేష్, మాలోత్ బికు,రమేష్ నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని నారక్కపేట ఉన్నత పాఠశాలలో 2002 నుండి 2023 వరకు పదవ తరగతి చదువుకున్న 20 ఏళ్ల పూర్వ విద్యార్థుల ఆత్మీయ మహాసమ్మేళనం, 20ఏళ్లపాఠశాలలో విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుల సన్మానోత్సవం, స్పర్శ- 2024 మహోత్సవం ఎంతో ఘనంగా శనివారం పూర్వ విద్యార్థులు నిర్వహించారు. ముందుగా పాఠశాల ఆవరణంలో సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలవేసి సరస్వతి దేవి పూజలు నిర్వహించారు. అనంతరం కార్యక్రమాన్ని మాజీ ఎంఈఓ దేవ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా హెచ్ఎం సుధాకర్ రావు వ్యవహరించి గడిచిన 20 ఏళ్ల విద్యార్థులకష్టసుఖాల గురించి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు పాటలు పాడుతూ నత్యాలు చేస్తూ అలరించారు. అలనాటి ఉపాధ్యాయులను స్మరించుకుంటూ ప్రతి ఉపాధ్యాయునికి జ్ఞాపిక అందిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్‌కుమార్, డీఎస్ఓ శ్రీనివాస్, ఎంఈఓ సత్యనారాయణ, ఎంఎస్ఓ శ్రీనివాసరావు, కృష్ణమూర్తి, అనురాధ, సదాశివరావు, గ్రామ మాజీ సర్పంచ్ వక్కల మల్లక్క, చంద్రమౌళి, పాఠశాల చైర్మన్ రాయసాబ్, ఎంపీటీసీ విజయలక్ష్మి రవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని నిరాశపరిచిన రాష్ట్ర బడ్జెట్


నవతెలంగాణ-కాశిబుగ్గ



విద్యారంగ బలోపేతానికి కృషి చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో మాత్రం కేవలం 7.75 శాతం (రూ.21,389) నిధులు కేటాయించి నిరాశపరిచిందని ఏఐఎస్‌బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాకీ నవీద్ అన్నారు. శనివారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై హకీం నవీన్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో యూనివర్సిటీల అభివృద్ధి కోసం కేటాయించిన రూ.500 కోట్లు కనీసం యూనివర్సిటీల మౌలిక వసతుల సదుపాయాల కోసం సరిపోవని అన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజ్ రింబెర్స్మెంట్ విడుదల కాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఈ బడ్జెట్ లో వాటి ప్రస్తావన లేకపోవడం విద్యార్థులను నిరాశపరిచిందన్నారు. తక్షణమే బడ్జెట్ ప్రతిపాదనలు సవరించి ప్రొఫెసర్ కొఠారి కమిషన్ ప్రతిపాదించిన విధంగా రాష్ట్ర బడ్జెట్లో 30శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఆడపిల్లలపై వివక్ష చూపరాదు

నవతెలంగాణ-భీమదేవరపల్లి



ఆడపిల్లలనే భావనతో చిన్నచూపు చూడరాదని జిల్లా మహిళా సాధికారత కేంద్రం మిషన్ కో-ఆర్డినేటర్ కళ్యాణి అన్నారు. మండలంలోని ముల్కనూర్ అంగన్వాడి కేంద్రంలో బేటి బచావోబేటి పడావో పై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సమాజంలో ఆడ మగ అనే భేదాలతో ఆడవారిపై వివక్ష చూపడం బాధాకరమన్నారు గర్భ నిర్ధారణ పరీక్షలు చేసి భ్రూణ హత్యలకు పాల్పడడం నేరమన్నారు. చిన్నారులకు సకాలంలో టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుశీల, ఏఎన్ఎం స్వరూప, టీచర్లు లలిత, రాధిక, శోభారాణి, రజిత, సరోజన, రాధ, రమాదేవి, ఆశా కార్యకర్తలు జ్యోతి, స్వరూప, మహిళలు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ ఖాయం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ మెజార్టీ సాధిస్తుందని, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో విజయకేతనంఎగురవేయడం ఖాయమని యూత్ కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి వెలిమినేటి సురేష్, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్‌లు అన్నారు. శనివారం స్థానిక డిసిసి కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జనగామ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కమిటీ సమావేశంలో యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు చిట్యాల కమలాకర్ అధ్యక్షత వహించగా సురేష్, శివరాజ్ యాదవులు మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ప్రకాష్ యాదవ్, వివిధ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపిన స్పెషల్ ఆఫీసర్



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని పటేల్‌గూడెం గ్రామంలో ఎన్నో ఏండ్ల నుండి డ్రైనేజీ, వర్షపు నీరు బయటకు వెళ్ళే మార్గం లేక ఇబ్బందులు తలెత్తే ప్రధాన సమస్యల పరిష్కారం కోసం శనివారం తహసీల్దార్ వినయలత పర్యటించారు. మొదటి గ్రామ సభ రోజునే గ్రామంలో ఉన్న సమస్యలను నూతన స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్య మీద పలుమార్లు జిల్లా, మండల అధికారులకు, నాయకులకు తెలిపిన ఇప్పటి వరకు ఎలాంటి స్పందనలేదని తెలుపగా ఈ విషయం పై స్థానిక ప్రజలతో మాట్లాడి తక్షణమే స్పందించి పరిశీలించి ఊరి పక్కనే వున్నా ఆక్రమించుకున్న చెరువు కాలువని సర్వే చేయించి ఉండబడిన కాలువని వెంటనే పునరుద్ధరించే పనులను ప్రారంభించి నీరు బయటకు వెళ్లే విధంగా చేస్తున్న ఎంఆర్‌వోకు గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈవీఎంల ఎఫ్ఎల్‌సిరికార్డుల పరిశీలన

- 14 లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



కలెక్టరేట్లోని ఈవీఎం గోదాంలో జరుగుతున్న ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్ఎల్‌సి) 6వ రోజు శనివారం కూడా కొనసాగింది. కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఈవీఎంల ఎఫ్ఎల్‌సి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోదాంలో ఈవీఎం యంత్రాల ఎఫ్ఎల్‌సి ప్రక్రియ ఆరవ రోజు కొనసాగుతుందని,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఇంజనీర్ల ఆధ్వర్యంలో అత్యంత పారదర్శకంగా ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. తనిఖీ ప్రక్రియ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను పరిశీలించారు. సాంకేతిక నిపుణులకు పలు సూచనలు చేశారు. ఈ నెల 14లోగా ఎఫ్ఎల్‌సీ పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ మొదటి దశ తనిఖీల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి రవీందర్, సాంకేతిక నిపుణులు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి సర్వే తనిఖీ

నవతెలంగాణ-తరిగొప్పుల

గృహలక్ష్మి పథకంలో ప్రభుత్వం తలపెట్టిన రూ.500లకు సిలిండర్ ఇచ్చే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు జొన్నగొని నరసింహులు గౌడ్ ఆధ్వర్యంలో శనివారం పరిశీలించారు. అనంతరం శానిటైజేషన్ కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు వాటర్ ట్యాంకులను క్లీనింగ్ పరిశీలించి వాటర్ ట్యాంకుల వద్ద శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాలను అర్హులకు అందేలా తలపెట్టిన ఇంటింటి సర్వే చేపట్టినట్లు, సర్వే నిర్వహిస్తున్న సిబ్బందికి కాంగ్రెస్ తరపున అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సురేష్, కోశాధికారి గొలుసుల రాజు, యువత అధ్యక్షుడు చిరంజీవి, సీనియర్ నాయకులు పల్చని రమేష్ గౌడ్, గోరంతల వీరన్న, గాలి ఐలయ్య, వెంకటస్వామి,గాలి రాజు, రమేష్, కుమార్, శేఖర్, గాలయ్య, యాదగిరి, ఈశ్వరయ్య తదితరులకు పాల్గొన్నారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-తరిగొప్పుల

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం అర్ధరాత్రి మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై దూదిమెట్ల నరేష్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బొంతగట్టునాగారం గ్రామానికి చెందిన సుంకరి బాలయ్య(57) వ్యక్తిగత పనుల నిమిత్తం సాయంత్రం బొత్తలపర్రె గ్రామానికి వెళ్లి స్వగ్రామానికి తిరిగి వస్తున్న క్రమంలో హుస్నాబాద్, జనగామ ప్రధాన రహదారిపై ఏడుపోచమ్మల గుడి కూడలి వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో తీవ్రగాయాలపాలై సుంకరి బాలయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి మృత దేహాన్ని జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

స్టేషన్‌ఘనపూర్ సీఐగా ముస్కు రాజు బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

స్టేషన్‌ఘనపూర్ పోలీస్‌స్టేషన్‌కు నూతన సర్కిల్‌ఇన్స్పెక్టర్‌గా ముస్కు రాజు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ పోలీస్‌స్టేషన్‌లో సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వర్తించిన సట్ల రాజు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో ముస్కు రాజు నియమితులయ్యారు. 2009 బ్యాచ్‌కు చెందిన వారు. విధినిర్వహణలో రామగుండం కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లి సీఐగా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రజలు ప్రజాప్రతినిధుల సహకారాలతో ఫ్రెండ్లీ పోలీస్‌గా వ్యవహరించి, ప్రజలందరికీ అందుబాటులో ఉంటానన్నారు. ప్రజల భాగస్వామ్యంతో శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడతానని తెలిపారు.

సీపీని కలిసిన జనగామ సీఐ రఘు

నవతెలంగాణ-జనగామ



జనగాం పోలీస్‌స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన రఘు శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నిజాయితీతో విధులు నిర్వహిస్తూ,న్యాయం జరుగుతుందనే భరోసాను బాధితులకు కల్పిస్తూ, ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు.

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు 89 మంది హాజరు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలకు శనివారం 92 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా ముగ్గురు గైరాజరయ్యారని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి బైరు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒకేషనల్ విభాగంలో 37 మంది విద్యార్థులకు గాను ఇద్దరు గైర్హాజరైనట్లు తెలిపారు. మధ్యాహ్నం జనరల్ విభాగంలో 50 మంది విద్యార్థుల్లో ఒకరు గైర్హాజరై 49 మంది పరీక్షలు హాజరయ్యారని, ఒకేషనల్ విభాగంలో 29 మంది విద్యార్థులకు 28 పరీక్షలు రాసినట్లు ఆయన తెలిపారు. తనతో పాటు డీఈసీ సభ్యులు ఆంజనేయరాజు స్థానిక ఏబీవీ జూనియర్ కళాశాలను సందర్శించినట్లు తెలిపారు.

విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలని 16వ వార్డ్ కౌన్సిలర్ గడెపాక రామచంద్రం అన్నారు. శనివారం స్థానిక హరిజన కాలనీ పాఠశాలలో నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవంలో ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించే అవకాశం ఉందన్నారు. స్వయం పరిపాలన దినోత్సవంలో ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులను ఆయన అభినందిస్తూ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్‌ఎం ఎస్.రాములు అధ్యక్షత వహించగా సిఆర్పి హరిత, పాఠశాల ఉపాధ్యాయులు వి.శాంత, ఆంజనేయులు, రాజేశ్వరి, జాసింతరాణి తదితరులు పాల్గొన్నారు.

మూఢ విశ్వాసాలను వీడండి - సైన్స్‌ను అనుసరించండి

- చెకుముకి పోటీల్లో శాస్త్రవేత్తల సూచన

నవతెలంగాణ-జనగామ



మూఢ విశ్వాసాలను వీడి సైన్స్‌ను ఆచరించి అభివృద్ధికి తోడ్పడాలని రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీల్లో పాల్గొన్న పలువురు శాస్త్రవేత్తలు సూచించారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జనగామలో జరుగుతున్న రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ పోటీల 2వ రోజు విద్యార్థులు పెంబర్తిలో ఫీల్డ్ విజిట్ చేశారు. అనంతరం జరిగిన మీట్ ద సైంటిస్ట్ కార్యక్రమం జెవివి సీనియర్ నాయకులు, ఎన్ఐటి ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రిటైర్డ్ సీనియర్ శాస్త్రవేత్త, సీసీఎంబీ హైదరాబాద్ ప్రొఫెసర్ రాధా రాణి మాట్లాడుతూ శాస్త్రవిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందుతున్నా మూఢ విశ్వాసాలను అనుసరించేవారన్నారని, ఇదే సమాజ అభివృద్ధికి ఆటంకంగా మారిందన్నారు. అనేక పరిశోధనలతో వ్యాధుల నివారణకు మందుల ఉత్పత్తి జరుగుతున్నా, శాస్త్రీయంగా నిరూపితం అవుతున్నా కూడా సమాజంలో ఇంకా సైన్సును నమ్మే పరిస్థితి లేదన్నారు. పాత పద్ధతులను అనుసరిస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకున్నవారు కూడా ఉన్నారన్నారు. సైన్స్‌ను అనుసరించడం ద్వారా సమాజం ముందడుగు వేస్తుందని తెలిపారు.

ఖగోళ రహస్యాలపై విశేష పరిశోధనలు అవసరం : ప్రొఫెసర్ రుక్మిణి

ఖగోళ రహస్యం పై ఇంకా పరిశోధనలు జరగవలసిన అవసరం ఉందని ప్రొఫెసర్ రుక్మిణి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ప్రజల్లో ఖగోళ విషయాల పట్ల పూర్తిఅవగాహన లేదని, గ్రహణాల విషయంలో ఇంకా భయపడుతున్నారని, అది సాధారణంగా జరిగే ప్రక్రియేనని అన్నారు. ప్రజలలో చైతన్యం తేవాల్సిన బాధ్యత జనవిజ్ఞాన వేదిక లాంటి సంస్థలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు అడిగిన ఆసక్తికరమైన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రఘునందన్, డైరెక్టర్, ప్లానిటరీ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రొఫెసర్ ఆదినారాయణ, ఎన్ఐటి ప్రొఫెసర్ కృష్ణానంద్, జెవివి రాష్ట్ర అధ్యక్షులు కోయా వెంకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మర్రెడ్డి, రవీందర్, ఆకుల శ్రీనివాస రావు, చంద్రశేఖర్ రావు, ప్రతినిధులు లక్ష్మణ్ జీ, సుధీర్ రెడ్డి, బాల్ రాజ్, కృష్ణ, కనకయ్య, శోభన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సోమయ్య మరణం సీపీఎం పార్టీకి తీరని లోటు

- సింగారపు రమేష్, రాపర్తి సోమయ్య

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకులు (సంగెం) జ్యోతి సోమయ్య మరణం పార్టీకి తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, రాపర్తి సోమయ్య అన్నారు. అనారోగ్యంతో జ్యోతి సోమయ్య మృతి చెందగా శనివారం సిపిఎం ఆధ్వర్యంలో వారి మృతదేహంపై ఎర్రజెండా కప్పి, పూల మాల వేసి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమయ్య మరణించడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సోమయ్య ఏసిరెడ్డి నర్సింహారెడ్డి, మంతెన నారాయణరెడ్డిలతో కలసి ప్రజా ఉద్యమాల్లో చురుకైనా పాత్ర పోషించారన్నారు. గూడూరు గ్రామ ఉపసర్పంచ్‌గా, గ్రామ శాఖ కార్యదర్శిగా సేవలందించారని కొనియాడారు. తానునమ్మిన ఆశయం కోసం చివరి వరకు పని చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల నాయకులు సోమసత్యం, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు జ్యోతి ఉపేందర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మైలారం వెంకటేశ్వర్లు, ఎదునూరి మదార్, సీపీఎం నాయకులు సోమ అశోక్ బాబు, మాసం పల్లి నాగయ్య, బెల్లి సంపత్, పనికేర రాజు, పనికెర భాస్కర్, నాయిని శ్రీను, మామిడాల సోమన్న, తోటకూరి శాంతమ్మ, లొంక సోమన్న, వివిధ ప్రజా సంఘాల నాయకులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

అధిక ధరలకు యూరియా విక్రయిస్తే కఠిన చర్యలు

- తూనికలు, కొలతల అధికారి శ్రీనివాస్

నవతెలంగాణ-పాలకుర్తి



అధిక ధరలకు యూరియా విక్రయించి రైతులను మోసం చేసేందుకు ప్రయత్నిస్తే చర్యలు తప్పవని తూనికలు కొలతల జిల్లా అధికారి శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున ఫెర్టిలైజర్, సోమేశ్వర స్టోన్ క్రషర్, పాన్‌షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున ఫెర్టిలైజర్ షాపులో నికాన్ క్రాప్ ప్రొడక్షన్ కూకట్పల్లి హైదరాబాద్‌కు చెందిన ఆర్గాన్ ప్రొడక్షన్ వెస్ట్ సైడ్ కంపెనీ ప్యాకింగ్ బై కస్టమర్ కేర్ ఈమెయిల్ ఐడి ముద్రించలేదని, కంపెనీకి 5000 రూపాయలు జరిమానా విధించామని తెలిపారు. మండల కేంద్రంలో ఓ పాన్ షాపులో కూల్ డ్రింక్స్ అధిక ధరలకు విక్రయిస్తున్నారని సమాచారంతో పాన్‌షాప్‌ను తనికీ చేసి 1000రూపాయలు జరిమానా విధించామన్నారు. శ్రీ సోమేశ్వర స్టోన్ వే బ్రిడ్జిని తనిఖీ చేసి రెన్యూవల్ కోసం ముద్ర వేశామని తెలిపారు. షాపుల్లో తూకం సరిగ్గా లేకపోయినా షాపు యజమానితో పాటు కంపెనీ యజమానిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎమ్మార్పీ రేటుకే వస్తువులను అందించాలని, అడ్రస్ కరెక్ట్‌గా ఉండాలని తెలిపారు. రైతులకు అందించే ఎరువులతో పాటు, వినియోగదారులకు అందించే వస్తువుల పై బిల్లులు తప్పకుండా ఇవ్వాలని ఆదేశించారు.

నామమాత్రంగా తనిఖీలు

మండలంలోని ఫెర్టిలైజర్ షాపులతోపాటు కిరాణం షాపులలో అధిక ధరలకు ఎరువులు, క్రిమిసంహారక పురుగుల మందులు, కిరాణం సామానులు విక్రయిస్తున్నప్పటికీ ఒకటి, రెండు షాపులను మాత్రమే నామమాత్రంగా తనిఖీలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. షాపులను తనిఖీ చేసేందుకు తూనికలు కొలతల అధికారి తలుచుకుంటే ఎరువుల షాపులతో పాటు కిరాణం షాపుల్లో అనేక అక్రమాలు వెలుగులోకి వస్తాయని అభిప్రాయాలను వినియోగదారులు వ్యక్తం చేస్తున్నారు. ప్రతి షాపును తనిఖీ చేసే అధికారం తూనికలు కొలతల అధికారికి ఉందని, కేవలం ఫెర్టిలైజర్ షాపులను మాత్రమే తనిఖీచేసి వెళ్లిపోవడంపట్ల పలు అనుమానాలకు తావిస్తుందనే అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. రైతులు వినియోగదారులు నష్టపోకుండా ఎరువుల షాపులతో పాటు కిరాణం షాపులపై దాడులు నిర్వహించి అక్రమాలను, మోసాలను అరికట్టేందుకు తూనికలు కొలతల అధికారులు దృష్టి పెట్టాలని, నామమాత్ర తనిఖీలకు స్వస్తి పలకాలని ప్రజలు కోరుతున్నారు.

చీటింగ్ కేసు నమోదు చేయాలి : సీపీఎం

నవతెలంగాణ-జనగామ



ఇంటి స్థలాల విషయములో పేద ప్రజలను మోసం చేసిన జనగామ పట్టణానికి చెందిన అల్లాడి మోహన్ రావు, ఈశ్వర్‌రావులపైన చీటింగ్ కేసు నమోదు చేయాలని సీపీఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ డిమాండ్ చేశారు. పేద ప్రజలకు ప్లాట్లు అమ్మి వారికి జాగా చూపించకుండా మోసం చేసి ఇబ్బందులు పెడుతున్న సదరు వ్యక్తుల పైన చీటింగ్ కేసు నమోదు చేసి పేద ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో అల్లాడి మోహన్ రావుకు చెందిన సర్వే నెంబర్ 400, 401 భూమిలో ప్లాట్లు కొనుగోలు చేసిన పేదప్రజలు సీపీఎం ఆధ్వర్యంలో జెండాలు పాతి భూమిని స్వాధీనపరచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బూడిద గోపి, జోగు ప్రకాష్‌లు మాట్లాడుతూ 2001లో ఈ సర్వే నెంబర్లలో ప్లాట్లు చేసి హమాలి, రిక్షా, దడువాయి, గుమస్తా, భవన నిర్మాణ కార్మికులకు అల్లాడి మోహన్ రావు, ఈశ్వర్ రావులు విక్రయించారన్నారు. అల్లాడి వారి వంశస్థులకు, నేమ్మతి వంశస్థులకు మధ్య గట్టు సమస్య పరిష్కారం చేసుకోకుండా ప్లాట్లు కొనుగోలు చేసిన పేదలను ఇబ్బంది పెడుతున్నారన్నారు. సర్వేల పేరిట ప్లాట్లు కొనుగోలు చేసిన పేదలకు అన్యాయం జరిగేలా చేస్తున్నారన్నారు. ఈ విషయంలో ప్లాట్లు అమ్మిన అల్లాడి వంశస్థులు ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి న్యాయం చేయాలన్నారు. ఈనెల 12న నిర్వహించు సర్వేను నిలుపుదల చేసేలా అల్లాడి ఈశ్వరరావు, మోహన్ రావులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి అన్యాయం చేసే కుట్రబుద్ధి అల్లాడి వారిది బయటపడిందని సీపీఎం నాయకులు మండిపడ్డారు. ఇప్పటికైనా అల్లాడి ఈశ్వరరావు మోహన్ రావు సమస్య పరిష్కారం కోసం ముందుండాలన్నారు. లేకుంటే ప్లాట్లు కొనుగోలు చేసిన పేదప్రజల బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, ప్లాట్ల కొనుగోలుదారులు సానిక బిక్షపతి, మంగ సిద్ధి రాములు, నోముల శ్రీశైలం, గొరిగే మధు, ఎర్రం వెంకన్న, ఏగుర్ల మీనయ్య, మార్క సంతోష్, మరాఠీ చంద్రయ్య, మంగ శంకర్, గొరిగే రాజు, గిరి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్యకు వెళ్లిన శాతాపురం వాసులు

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని శాతాపురం గ్రామానికి చెందిన వేల్పుల దేవరాజ్, మారుజోడు సంతోష్,మారుజోడు శంకర్,ఇటికాల సోమాజిలు అయోధ్యకు తరలివెళ్లి శనివారం రామాలయాన్ని సందర్శించి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్యలో రామాలయ నిర్మాణం అద్భుతంగా ఉందన్నారు.అయోధ్యకు తెలంగాణ నుండి వెళ్లే సందర్శకులకు కేంద్ర ప్రభుత్వం భద్రత కల్పిస్తూ ఘనంగా స్వాగతం పలుకుతుందని తెలిపారు.అయోధ్యలో తెలంగాణ సందర్శకుల కోసం ప్రత్యేక గ్యారేజీలు ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రజలు చూడాల్సిన పర్యాటక కేంద్రంగా అయోధ్యను తీర్చిదిద్దారన్నారు.



ప్రజా ప్రభుత్వం పని తీరుకు బడ్జెట్ నిదర్శనం

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం పని తీరుకు శాసనసభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ నిదర్శనంగా మారిందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఉందని తెలిపారు. గత ప్రభుత్వం వలె దుబారా ఖర్చులకు, డాంబికాలకు వెళ్లకుండా వాస్తవ పరిస్థితులకు అద్దం పట్టిందని తెలిపారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ మొత్తం 2,75,891 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని వివరించారు. బడ్జెట్‌లో సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని.ఆరు గ్యారంటీల అమలులో భాగంగా బడ్జెట్‌లో ఆయా రంగాలకు పెద్ద పీట వేశామన్నారు. ఆరు గ్యారంటీల అమలకు బడ్జెట్‌లో 20 శాతానికి పైగా 53,196 కోట్ల నిధులు కేటాయించిందని సంతోషం వ్యక్తం చేశారు.



భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

- వ్యకాసా జిల్లా సహాయ కార్యదర్శి వడ్లకొండ సుధాకర్
- రైతు సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 16న తలపెట్టిన కార్మిక సమ్మె, భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వడ్లకొండ సుధాకర్, రైతు సంఘం మండల కార్యదర్శి నక్క యాకయ్య పిలుపు నిచ్చారు. శనివారం మండలంలోని కోనూరు, తిరుగు, కొనాయిచలం గ్రామాలలో కేంద్ర బిజెపి కార్పొరేట్, మతతత్వ విధానాలను ప్రతిఘటిద్దాం అనే కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక, కర్షక ప్రజావ్యతిరేక విధానాల అవలంబిస్తుందని, ప్రజలకు అవసరమైన టువంటి నిత్యవసర సరుకుల ధరలు పెంచి ప్రజలనుఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారన్నారు. కార్మిక చట్టాలు రద్దుచేసి కార్మికులను చీకటి రోజులకు నెట్టి కార్మికులతో వెట్టిచాకిరి చేయించే లేబర్ రోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వంద నుండి 200 రోజులకు పెంచాలని డిమాండ్ చేశారు. సమస్యలన్నింటిని ప్రజల్లోకి తీసుకెళ్లి ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె గ్రామీణ భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సాగ శ్రీను, బుల్లె కృష్ణంరాజు, సమ్మయ్య, రమేష్, సత్తయ్య, గోపాల్, కుమార్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



సమగ్ర సర్వే వివరాల నమోదును త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

నవతెలంగాణ-జనగామ

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్యాస్ సబ్సిడీ అర్జీదారుల సమగ్ర వివరాలను యాప్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అన్నారు. అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్‌తో కలిసి కలెక్టర్ శనివారం పట్టణంలో గణేష్‌వాడలో పర్యటించారు. గ్రామ, వార్డు, స్థాయిలో పిపి యాప్‌లో ఏ విధంగా నమోదు చేస్తున్నారనే వివరాలను స్వయంగా పరిశీలించి బృందం సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 7 నుంచి 14వరకు జరుగుతోన్న ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మొక్కల పెంపకం, సంరక్షణకు సంబంధించి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ప్రత్యేక అధికారులు,తహసీల్దార్‌లు, ఎంపిడిఓతో నిత్యం టెలీకాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తూ అధికారులకు దిశానిర్దేశాలు తగు సూచనలు జారీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజాపాలన ప్రత్యేక యాప్‌లో నమోదు చేయటంలో వెనుకంజలో ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి గడువులోగా లక్ష్యాన్ని పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్ఓ ఎం.రోజా రాణి, మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళి, సంబంధిత అధికారులు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.



గురుకులాల్లో హైమాస్ లైట్స్ ప్రారంభం

నవతెలంగాణ-పాలకుర్తి

బాలికల గురుకుల పాఠశాలల్లో చీకటిని పారద్రోలి వెలుతురు నింపేందుకే హైమాస్ లైట్ల ఏర్పాటు చేశామని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు.మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలతో పాటు కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో జెడ్పీ నిధులతో ఏర్పాటు చేసిన మూడు హైమాస్ లైట్లను జెడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్‌తో కలిసి ఎంపిపి నాగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో చాలీచాలని వెలుతురుతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, హైమాస్ లైట్ల ఏర్పాటుతో క్రీడలతో పాటు స్టడీఅవర్ వరకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గురుకుల పాఠశాలలో హైమాస్ లైట్లు ఏర్పాటు పట్ల గురుకుల పాఠశాలల ప్రిన్సి పాల్, ప్రత్యేక అధికారి అనుముల లక్ష్మి, భైరపాక నవీనలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటాచారి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పసునూరి నవీన్, కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు కమ్మగాని నాగన్న, పట్టణాధ్యక్షులు కర్ణాకర్ సాంఘిక సంక్షేమ, కస్తూర్బా, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, రమాదేవి, సొన్నాయిల కృష్ణ వేణి, బాల, కృష్ణవేణి, సృజన, సునీత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జంగా రాఘవరెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పాలకుర్తి



డిసిసిబి మాజీ చైర్మన్, కాంగ్రెస్ జనగామ జిల్లా మాజీ అధ్యక్షుడు, పాలకుర్తి నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ జంగా రాఘవరెడ్డి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని శనివారం మండలంలోని కాంగ్రెస్ నాయకులు కేక్‌కట్ చేసి రాఘవరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం, రైతుల సంక్షేమం కోసం రాఘవరెడ్డి నిరంతరం కృషి చేశాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు లావుడియా భాస్కర్ నాయక్, మాజీ ప్రజా ప్రతినిధులు కారుబోతుల శ్రీనివాస్ గౌడ్, గడ్డం యాక సోమయ్య, గుగులోతు కిషన్ నాయక్, బోడ మహేందర్ నాయక్, బాదావత్ సురేష్ నాయక్, బైకాని ఐలేష్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన వ్యాయామ ఉపాధ్యాయులు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండల కేంద్రం వ్యాయామ ఉపాధ్యాయులు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్ మర్యాద పూర్వకంగా కలిశారు. మహబూబాబాద్ జిల్లాలోని స్కూల్ గేమ్స్ అభివృద్ధికి సహకరించాలని తెలంగాణ రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయ సంఘం సభ్యులు జిల్లా కలెక్టర్ అద్వైత కుమార్ సింగ్‌ను కోరడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల్లో మహబూబాబాద్ జిల్లాను తెలంగాణలో ముందజలో నిలపాలని, తన సహాయ, సహకారాలు తప్పక ఉంటాయని తెలిపారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో స్కూల్ గేమ్స్ ఆఫ్ ఇండియా మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి జ్యోతి, పిఇటి అధ్యక్షులు కె.రాజేందర్, షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి హెచ్.ఐలయ్య, కే.ప్రభాకర్, తెలంగాణ సమగ్ర శిక్ష (ఆర్ట్‌క్రాఫ్ట్ పిఇటి) ఉపాధ్యాయులు ఎండీ.నసరుద్దీన్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

4

మహబూబాబాద్

ఆదివారం | ఫిబ్రవరి 11, 2024 | www.navatelangana.com

మొదలైన చేతి పంపుల రిపేరు

'నవతెలంగాణ' వార్తకు స్పందన





నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో నిరుపయోగంగా ఉన్న 'చేతిపంపుల సంగతి ఇంతేనా"..? అనే అంశంపై **'నవతెలంగాణ'** వార్త కథనంపై అధికారులు స్పందించారు. శనివారం మండలంలోని తానంచర్ల శివారు ధరావత్ తండా, అబ్బాయి పాలెం-ధరావత్ తండాలోఉన్న చేతిపంపులను రిపేరు చేశారు. మండల అధికారులు ఆదేశాల మేరకు చేతిపంపుల మరమ్మతులను చేపట్టారు. ఈ చేతిపంపుల మరమ్మత్తు కార్యక్రమంలో మెకానిక్ బిచ్చునాయక్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కర్కాలలో మహిళలకు చీరల పంపిణీ



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని కర్కాల గ్రామ పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఝాన్సీ రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ఆడపడుచులకు కానుకగా చీరలను పంపిణీ చేశారు. చీరలను కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంచు సంతోష్‌లు కాంగ్రెస్ గ్రామ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్కాల గ్రామ ప్రజలకు దుర్గాదేవి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, దుర్గామాత పండగ సందర్భంగా ఆడపడుచు కానుకగా ఝాన్సీ రెడ్డి రాజేందర్ రెడ్డి చీరల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు ఎర్ర వెంకటరెడ్డి, నాయకులు గంజి దేవేందర్ రెడ్డి, నకరికంటి కొమురయ్య ఎడ్ల వెంకటరెడ్డి, సేగ్యం రామ్మూర్తి, ఎర్ర మల్లారెడ్డి, నాగయ్య, ఎర్ర హరీష్ రెడ్డి, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ సౌందర్యకి ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయుపార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కేసముద్రం మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. రైలు,రోడ్డు మార్గాలు కలిగినటు వంటి మండలమని డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కళాశాల ఏర్పాటు చేయడంలో ఏమాత్రం నిర్లక్ష్యం జరిగినా దశలవారీగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బిచ్చ నాయక్, జాటోత్ ఏకలవ్య, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేతిరి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతి సర్వేను తనిఖీ చేసిన డీఈ



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలం కేంద్రంలోని బ్రహ్మ గారి గుడితండలో రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందించేందుకు విద్యుత్ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సేకరించడానికి ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. సర్వే కార్యక్రమాన్ని కేసముద్రం మండల కేంద్రంలో శనివారం డిఈ విజయ్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఈ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా పాలనలో గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల విద్యుత్తు పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న విద్యుత్ సిబ్బందికి విద్యుత్ సర్వీసు నెంబర్, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, ప్రజాపాలన దరఖాస్తు రసీదు చూపించి వివరాలను నమోదు చేయించుకోవాలని కోరారు. సర్వే కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఈకార్యక్రమంలో ఏఈ రాజు,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, జయంత్ కుమార్ పాల్గొన్నారు.

స్కూల్ బస్సు ఢీకొని యువకుడు దుర్మరణం

నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని బురహాన్‌పురం గ్రామ శివారు సబ్ స్టేషన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ప్రైవేటు బస్సు ఢీకొని ఘటనలో యువకుడు ధారావత్ శంకర్ (28) దుర్మరణం చెందిన సంఘటన శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం మండలంలోని గుండెపుడి గ్రామానికి చెందిన ధారావత్ శంకర్ సూర్యాపేట జిల్లా కందగట్ల గ్రామం ఓ తండాలో బొడ్రాయి పండుగ జరుగుతుండగా తనభార్యను అమ్మవారి ఇంటి వద్ద దించి వస్తుండగా ఈ సంఘటన జరిగింది. ఎదురుగా వస్తున్న బస్సు శంకర్ బైకు ఎదురుగా ఢీ కొనడంతో తలకు బలమైన గాయాలు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. పండుగ సంబరంలో ఉన్న కుటుంబ సభ్యులు విషాదంలో మునిగారు. సమాచారం తెలుసుకున్న భార్య తన భర్త శవాన్ని చూసి దుఃఖ సముద్రమైంది. మృతునికి భార్య, 8 నెలల కుమారుడు ఉన్నారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సంఘ శ్రీనివాస్



నవతెలంగాణ-నెల్లికుదురు

ఖమ్మంలో నేడు, రేపు జరిగే రాష్ట్ర ద్వితీయ విద్య వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ నెల్లికుదురు మండలం ప్రధాన కార్యదర్శి సంఘ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ఆలేరు ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజన విరామ సమయంలో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో రెండు రోజుల పాటు టిపిటిఎఫ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నయాబజార్ స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న విద్యా వైజ్ఞానిక మహాసభలకు మండలం నుండి ఉపాధ్యాయ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అంతరాలు లేని విద్య ప్రజల హక్కు-ప్రభుత్వ బాధ్యత అనే నినాదంతో ఈ రెండు రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి, ఉదయ్ కిరణ్, బిక్షపతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సేవాలాల్ జయంతి సెలవు దినంగా ప్రకటించాలి

నవతెలంగాణ-చిన్నగూడూరు

సేవాలాల్ మహారాజ్ జయంతి ప్రభు త్వం సెలవు దినంగా ప్రకటించాలని సేవా లాల్ సేన మండలాధ్యక్షులు బాదావత్ సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో సేవాలాల్ జయంతి ఉత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ చేశారు. సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను ఫిబ్రవరి 15న గత ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన విధంగానే నిర్వహించాలని కోరారు. 10 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భానోత్ రెడ్డి, గుగులోత్ సుధాకర్, మంగిలాల్, బాదావత్ రంగ్య, లాలు తదితరులు పాల్గొన్నారు.

నేటి జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-గార్ల

నేడు ఖమ్మం జిల్లా కేంద్రంలోని క్రిష్ణా ఫంక్షన్ హల్‌లో ఆదివారం సాయంత్రం 5 గంటలకు జరగనున్న గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా 21వ మహాసభను జయప్రదం చేయాలని అ సంఘం మండల నాయకులు గద్దపాటి రాము శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు నారపోగు సుదర్శన్ తదితరులు హాజరు కానున్నారని తెలిపారు.ఈ జిల్లా మహసభలో ఉమ్మడి ఖమ్మం జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సభ్యులు వందలాదిగా తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

పశుమిత్రలకు వేతనాలు నిర్ణయించాలి

- ఫిబ్రవరి 16 సమ్మెలో పశుమిత్రలు పాల్గొనాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్



నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న 2500 మంది పశుమిత్రలకు కనీస వేతనాలు నిర్ణయించాలని, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ కోరారు. శనివారం తెలంగాణ పశుమిత్ర వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌లో పశుమిత్రలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం మహిళ పొదుపు సంఘాలలో చురుకైన మహిళలను గుర్తించి, ట్రైనింగ్ ఇప్పించి, పశువైద్య శాఖలో గ్రామీణ ప్రాంతాలలో పశువులకు గొర్రెలకు మేకలకు గేదెలకు వంటి మూగ జీవాలకు అనేక రకాల వైద్య సేవలు చేస్తున్న మాకు ఏలాంటి వేతనం లేకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు.పశు వైద్యశాల అందుబాటులో లేని ప్రాంతాలలో ఎనిమిది సంవత్సరాల క్రితం ట్రైనింగ్ ఇచ్చి పశుమిత్రలను నియమించారని, పశుమిత్రలలో మెజారిటీగా వెనుకబడిన, అణగారిన వర్గాల మహిళలమే ఉన్నారని, వీరికి ఎలాంటి వేతనాలు గానీ పారితోషికాలు గానీ లేకుండా ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటుందని తెలిపారు. పశువులు అనారోగ్య సమస్యలకు గురైనప్పుడు రాత్రనకా, పగలనకా కష్టపడుతున్నారన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పశుమిత్రలకుకనీస వేతనం నిర్ణయించాలని, పారితోషకాలు, గుర్తింపు కార్డులు, యూనిఫాం, ప్రమాద బీమా, పిఎఫ్ ఈఎస్ఐ, టిఏ, డిఏలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎఐ ట్రైనింగ్ పశుమిత్రలందరకీ ఇవ్వాలని ఫిబ్రవరి 16 సమ్మెలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు కొత్త రజిని, గుగులోత్ ఝాన్సీ, భూక్య అరుణ తదితరులు పాల్గొన్నారు.

కేరళ తరహాలో ఉపాధి పనులు చేపట్టాలి

- వ్యాకాసా జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న



నవతెలంగాణ-మరిపెడ

కేరళ రాష్ట్రం తరహాలో మున్సిపాలిటీల్లో ఉపాధి హామీ పనులు చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో వ్యవసాయ కూలీలతో రాజన్న మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని విస్తరింపచేసి 200 పని రోజులు పెంచాలన్నారు. కనీస వేతనం రూ.600 ఇవ్వాలని, మున్సిపాలిటీలలో కేరళ తరహాలో ఉపాధి పనులు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం ఒక పది సంవత్సరాలుగాఅనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వల్ల ప్రజల జీవనం స్తంభించిపోయి ఆదాయం పడిపోయి రోజురోజుకు పేదరికం సంఖ్య పెరుగుతుందని. ఏప్రిల్‌లో రాబోతున్న పార్లమెంట్ ఎన్నికల దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం పాలిస్తున్న నరేంద్రమోడీ పేదలకు సబ్సిడీలు ఇస్తున్నట్లు పట్ల ముసలి కన్నీరు కారుస్తున్నారని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని దినాలు తగ్గించిందే నరేంద్ర మోడీ అని ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో తిరిగి రాయితీలు ప్రకటిస్తూ ప్రజలను మోసం చేసే కుట్రలు చేస్తున్నదని ఆయన మండిపడ్డారు. దేశంలో ఎన్నడూ లేనివిధంగా నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగాయని, అధిక ధరలను అరికట్టి నిత్యవసర సరుకులపై జిఎస్టి వేసి ప్రజల ఉసురు పంచుకుంటున్నారని, పేదలపై జిఎస్టిని ఉపసంహరించుకోవాలని, అటవీ హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, దళిత గిరిజన మైనార్టీ మహిళలపై జరుగుతున్న దారులను అరికట్టాలని, ధనవంతులపై పన్ను విధించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 16న జరిగే సమ్మెలో వ్యవసాయ కార్మికులు అత్యధికంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యురాలు ఎస్‌కే చాందిని, ఉపాధి కూలీలు ఊరుగొండ వెంకన్న, కత్తుల మహేష్, కత్తుల ఎల్లమ్మ, అలవాల చంద్రయ్య ,మంగమ్మ, హేమలత, శోభ, లక్ష్మి, కలమ్మ, వెంకన్న, శాంతమ్మ, హుస్సేన్, గంగ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలు పచ్చగా కళకళలాడుతూ ఉండాలి

- త్రాగునీరు, పారిశుద్ధ్య సమస్య లేకుండా చూడాలి
- జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో



నవతెలంగాణ-నెల్లికుదురు

గ్రామాల్లో స్వచ్ఛత పెంపొందించేందుకు పారిశుద్ధ్యం మెరుగుపరచి గ్రామాలు పచ్చగా అన్ని రంగాలుగా అభివృద్ధితో కలకలాడాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో సంబంధిత అధికారులను ఆదేశించారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నాలుగవ రోజు నెల్లికుదురు మండలంలోని నరసింహుల గూడెం గ్రామంలో అదనపు కలెక్టర్ ఆకస్మికంగా శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయంలో సంబంధిత రిజిస్టర్‌లను పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం, అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాలను సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. గ్రామంలో ఉన్న వైద్య సబ్‌సెంటర్ పల్లె దావఖానను సందర్శించి వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. గ్రామ ప్రజలతో త్రాగునీటి సమస్యలు ఏమైనా ఉన్నాయా..? అని అడిగి తెలుసుకున్నారు. లేదని నిరంతరం త్రాగునీరు అందుతున్నదని స్థానికులు తెలిపారు. కానీ, పాత ట్యాంకుకు మరమ్మత్తులు అవసరమని, అందుకు నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రతినిధులు అదనపు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తూ మామ్ శ్యామ్ రిజిస్టర్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆదేవిధంగా పాఠశాలలో విద్యార్థులతో గణిత శాస్త్రం మీకు ఎలా అర్థం అవతున్నది చేసి చూపించండి అని విద్యార్థులచే చేయించి విద్యార్థులు తెలివితేటలను ప్రశంసించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్‌లో త్రాగునీటికి పారిశుద్యనికి ప్రాధాన్యత ఇచ్చినందున ఎటువంటి సమస్యలు తలెత్తిన తక్షణం స్పందించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలో శానిటేషన్ నిర్వహణను పెంచాలన్నారు. మరుగుదొడ్లను ప్రభుత్వం పాఠశాలల్లో సౌకర్యాలను మెరుగు పరుస్తున్నందునవాటిని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజు, ఎంపీడీవో శేషాద్రి, ఎంపీఓ బండారు పార్థసారథి పంచాయతీ కార్యదర్శి మణిదీప్ వైద్య సిబ్బంది ఉపాధ్యాయులు అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

- సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ టీ.కుమారస్వామి



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజలు తమ ఆరోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ టి.కుమారస్వామి సూచించారు. శనివారం మానుకోట పట్టణంలోని 29, 30వ వార్డు ప్రజలకు ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీనియర్ ఫిజీషియన్ డయాబెటాలజిస్టు డాక్టర్ టి.కుమారస్వామి రోగులను ఉద్దేశించి మాట్లాడుతూ 40 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు బిపి షుగర్ పరీక్షలు చేయించుకుని ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ రోజుల్లో వయసుతో పరిమితం లేకుండా గుండె జబ్బులు వస్తున్నాయని, రోగాల నివారణకు తగు వ్యాయామం చేయాలని సూచించారు. అన్ని జబ్బులకు ప్రధాన కారణం బిపి, షుగర్ అని, ఈ జబ్బును గుర్తించి తగిన మందులు వాడితే జబ్బును పెరగకుండా కంట్రోల్ చేయవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరు మద్యానికి, పొగకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు, ఈ యొక్క ఉచిత హెల్త్ క్యాంపులో సుమారు 152 మంది పాల్గొని రక్త పరీక్షలు చేయించుకోగా అందులో కొత్తగా 84 మంది బీపీ షుగర్ ఉన్నట్లు పరీక్షల్లో నిర్ధారణ అయిందన్నారు. వీరందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. క్యాంపు నిర్వహకులు సీపీఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సూర్లపు సోమయ్య మాట్లాడుతూ డాక్టర్ కుమారస్వామి ఎంతో విలువైన సమయాన్ని తమ వార్డులల్లో కేటాయించి పేదవారికి వైద్య సదుపాయాలు అందించినందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్‌ని సుర్లపు సోమయ్య దంపతులు (సోమయ్య, సావిత్రి) ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం వార్డు నాయకులు చీపిరి యాకయ్య, నూనె శ్రీనివాస్, బేతమల్ల విజయలక్ష్మి, వెన్నమల కిరణ్, మట్టి నరేష్ పడిశాల కుమార్, రాయికంటి సమ్మయ్య, ఎస్‌డి జానీ, సురేష్ హాస్పటల్ స్టాఫ్ దారా భాస్కర్ రావు, మహంకాళి శ్రీకాంత్, గండమల్ల కృష్ణ, మెడికల్ రిప్స్ తదితరులు పాల్గొన్నారు.

ఫిష్ ఫుడ్ సెంటర్ ద్వారా ఆర్థిక అభివృద్ధి : డీఎఫ్‌వో అల్లు నాగమణి



నవతెలంగాణ-తొర్రూరు

ఫిష్ ఫుడ్ కియాస్కో సెంటర్ నిర్వహణ వల్ల ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని జిల్లా మత్స్యశాఖ డిఎఫ్ఓ అల్లు నాగమణి అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని సెంటర్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాలుగా డివిజన్ కేంద్రంలో చేపల వంటకాలు నిర్వహిస్తూ జీవనోపాధి పొందుతున్న నాగరాజును ప్రతీ ఒక్కరు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఈ సెంటర్లు దోహదపడతాయన్నారు. చేపలు అన్ని సీజన్లలో దొరుకుతాయని, వాటిలో విటమిన్లు అధికంగా ఉంటాయని దీనివల్ల ఆరోగ్యానికి శ్రేయస్కరమని, చేపలు తినడం వల్ల మేలు జరుగుతుందని, ఇలాంటి ఫిష్ ఫుడ్ కియాస్క్ సెంటర్లోనే తినాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రమోటర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ రాజుకు సమ్మె నోటీస్ అందజేత

- టిఆర్‌సిపిటియు మండలాధ్యక్షుడు సుదగాని ఉపేందర్ గౌడ్



నవతెలంగాణ-నెల్లికుదురు

తెలంగాణ రాష్ట్ర మోటార్ ట్రాన్స్‌పోర్ట్ వెహికల్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు ఈనెల 16న సమ్మె కొనసాగిస్తామని శనివారం స్థానిక తహసిల్దార్ కోడి చింతల రాజుకి వినతి పత్రం అందించినట్లు టీఆర్‌సిపిటియు యూనియన్ నెల్లికుదురు మండలాధ్యక్షుడు సుదగాని ఉపేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నేరెళ్ల ప్రవీణ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2019 అండ్ హిట్ అండ్ రన్ వన్ టు సెక్షన్ రద్దు చేయాలని మోటార్ కార్మికులకు తగిన విధంగా న్యాయం చేయాలని రవాణా సంక్షేమ కార్మిక చట్టాన్ని ఏర్పాటు చేయాలని, డ్రైవర్లను నష్టపోకుండా ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి గుండెబోయిన అశోక్, సభ్యులు మహబూబ్ అలీ, గంధం వెంకటేష్, ఆకుల ప్రభాకర్, దొంతుల పుల్లయ్య, సింగారం ప్రసాద్, తోట నవీన్, గంధసిరి వెంకన్న పాల్గొన్నారు.

ఎంపీ అవకాశం ఇస్తే అభివృద్ధి చూపిస్తా..

- డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్



నవతెలంగాణ-గూడూరు

రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ ఎంపీ అవకాశం ఇస్తే పార్లమెంట్‌లో అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మండల స్థాయి సామాజిక కార్యకర్తల సమావేశం గుగులోతు భీమ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ లకవత్ లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడుతూ గత 25 సంవత్సరాల నుండి కాంగ్రెస్‌లోనే వుంటూ కష్టాలు, నష్టాలు వచ్చినా, ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ధైర్యంగా కాంగ్రెస్‌లో కొనసాగుతూ 2007 నుండి 2011లో కాంగ్రెస్ నుండి నా సతీమణి ధనవంతి ఉమ్మడి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్‌గా పని చేసి ఎన్నో సేవలు అందించారని తెలిపారు. ప్రస్తుతం ఈ గిరిజన రిజర్వ్‌డ్ ప్రాంతంలో అభివృద్ధి ఆమడ దూరంలో ఉందని, గిరిజన తలరాత మారాలంటే కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమని అందులో నాకు ఎంపీ సీటు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతీ ఒక్క కార్యకర్త పని చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వాంకుడోత్ మంగీలాల్, రాందాస్ నాయక్, గోపి నాయక్, చందులాల్ నాయక్, రాంబాయి, సుజాత తదితరులు పాల్గొన్నారు

క్రమశిక్షణతో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- తహసీల్దార్ అశోక్ కుమార్



నవతెలంగాణ-గూడూరు

క్రమశిక్షణతో విద్యార్థులు చదివి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు గుర్తింపు వచ్చే విధంగా కృషి చేయాలని గూడూరు తహసీల్దార్ ఎం.అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం రాత్రి గూడూరు మండల కేంద్రంలోని మర్రిమిట్ట గ్రామంలో ఉన్న (గుమ్మడూర్) మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమం ప్రిన్సిపాల్ శ్వేత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తహసీల్దార్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థినిలు భవిష్యత్‌దృష్టిలో ఉంచుకొని లక్ష్య సాధనగా దిశలో కృషి చేస్తూ ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. విద్యా సంవత్సరంలో మండల టాపర్ నిలిచి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. గురుకుల పాఠశాల వందలాది మందికి క్రమశిక్షణతో ఉంచుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నిత్యం విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ శ్వేత, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. తదుపరి పాఠశాలలో వివిధ తరగతుల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థినీలకు బహుమతులను అందజేశారు. పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. తహసీల్దార్‌ను పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేత ఉపాధ్యాయ బృందం సన్మానించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-గూడూరు

గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీకి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు జన్ను రాజు ఇటీవల మృతి చెందగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఒకటవ ఎంపీటీసీ కత్తి స్వామి కుటుంబ సభ్యులకు 15వేల ఆర్థిక సహాయం, అరకింట బియ్యం అందజేసి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి యాకూబ్ పాషా, మాజీ ఎంపీపీ రేగా వెంకటేశ్వర్లు, మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న, కోరె కుమారస్వామి, ఎండి ఖదీర్ పాషా, వార్డు సభ్యులు హెచ్చు శివ, దోమ సతీష్, హెచ్చు మనోజ్, జన్ను నర్సయ్య, జన్ను సారయ్య శ్రీనివాస్, విష్ణు, రాజు కరుణాకర్ పాల్గొన్నారు. జన్ను రాజు కుటుంబ సభ్యులను గూడూరు తహసీల్దార్ఎం.అశోక్ కుమార్ పరామర్శించి క్వింట బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్.శివ, జన్ను సారయ్య, హెచ్. మనోజ్, నర్సయ్య కరుణాకర్, విష్ణు, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రాంచంద్రారెడ్డికి మాజీ ఎమ్మెల్యే నివాళి



నవతెలంగాణ-మరిపెడ

అనారోగ్యంతో మృతి చెందిన తానంచర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాడూరి రాంచంద్రారెడ్డి మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ శనివారం నివాళులర్పించారు. మండలంలోని తానంచర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ పాడూరి రాంచంద్రారెడ్డి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్రెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్‌రావు, జెడ్పిటిసి తేజావత్ శారదా రవీందర్‌నాయక్, ఓడిసిఎంఎస్ మాజీ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, మాజీ ఎంపిపి గుగులోతు వెంకన్న, మాజీ జెడ్పిటిసి బాల్ని మాణిక్యం, మరిపెడ మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, నాయకులు మెంచు అశోక్ కుమార్, అయూబ్ పాషాలు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. వారి వెంట జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు రావుల వెంకట్రెడ్డి, మాజీ సర్పంచ్ దిగజర్ల శ్వేత ముఖేష్, శ్రావణడ్డి, సీత వెంకన్న, తేజావత్ బాలాజీ, బానోతు శ్రీను, శంకర్, రవి, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

తోడబుట్టిన అక్కపై దాడి చేసిన వ్యక్తి అరెస్ట్



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని మాటేడు గ్రామానికి చెందిన మహంకాళి వెంకన్న సొంత తోడబుట్టిన అక్కపై దాడి చేసిన సంఘటనలో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని మాటేడు గ్రామానికి చెందిన మహంకాళి వెంకన్న సొంత అక్క దూడపాక ఉప్పలమ్మను ఫిబ్రవరి 6న మద్యం సేవించడానికి డబ్బులు అడిగితే ఇవ్వనందుకు మాటువేసి మాటేడు ఎస్సీ కాలనీ అంబేద్కర్ బొమ్మవద్ద గొడ్డలితో నరికి హత్య ప్రయత్నం చేసిన మహంకాళి వెంకన్నను అరెస్టు చేసి రిమాండ్ చేయడం జరిగిందని ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె

నవతెలంగాణ-ములుగు



ఈ నెల 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మెలో భాగంగా ములుగు ప్రభుత్వ ఆస్పత్రిలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ వైద్య ఉద్యోగులు సూపరింటిండెంట్ డాక్టర్ జగదీష్‌కు, ఆర్ఎంఓ ప్రవీణ్ ప్రవీణ్ రెడ్డికు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ ట్రేడ్ యూనియన్ తరపున ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ గాదె రమేష్, స్టేట్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ ఫజల్, మెడికల్ అండ్ హెల్త్ వైద్య ఉద్యోగులు సురేష్, వేణు నాయక్, కష్ణ, విజయ్, చందర్, స్వామి, సదయ్య రాజయ్య, కుమార్, నాగరాజ్, రవి, కిరణ్ పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు



నవతెలంగాణ-గోవిందరావుపేట

ఎండలు విస్తతంగా కొడుతున్నందున మేడారం భక్తుల దాహార్తి తీర్చేందుకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశానుసారం గోవిందరావుపేట గ్రామ పంచాయితీ కార్యాలయం ఎదుట శనివారం చలివేంద్రం ప్రారంభించినట్లు పంచాయితీ కార్యదర్శి డేగల శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ మేడారం జాతరకు వెళ్లే భక్తులకు చలివేంద్రాలు అన్ని గ్రామ పంచాయల్లో ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేయగా చలివేంద్రం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ అశోక్, సిబ్బంది వెంకన్న, సంజీవరెడ్డి, ఉప్పలయ్య, సుమన్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



వైద్యరత్న అవార్డు గ్రహీతకు సన్మానం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

వైద్యరత్న అవార్డు గ్రహీత డాక్టర్ రమేష్ ను శనివారం కాటారం మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆతుకూరి శ్రీకాంత్ మాట్లాడుతూ బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల బలోపేతం కోసం వైద్య రంగంలో సేవలు అందిస్తున్న కాటారానికి చెందిన రమేష్ ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇసునం మహేందర్, బహుజన నాయకులు మెట్టు పురుషోత్తం, డీవైఎఫ్ఐ నాయకులు వేణు, సంతోష్, రవి, అభి అజయ్, పవన్, సంపత్, అంజి, ప్రణయ్, మునిందర్ తదితరులు పాల్గొన్నారు.

20న నులి పురుగుల నివారణ దినోత్సవం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్

నవతెలంగాణ-భూపాలపల్లి



ఈ నెల 20న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ఏర్పాటు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ముందుగా ప్రకటించిన విధంగా ఈ నెల 12వ తేదీకి బదులు 20వ తేదీన కార్యక్రమం నిర్వహించనున్నట్టు ప్రకటించారు. మాప్ ఆఫ్ డే ను ఈ నెల 19 కి బదులుగా 27వ తేదీన నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ విషయాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలు గమనించాలని కోరారు.

అక్రమంగా నిర్మించిన డబ్బాలను తొలగించాలి

సీపీఐ పట్టణ కార్యదర్శి సొతుకు ప్రవీణ్

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా కేంద్రంలోని బస్టాండ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్ ఆవరణంలో అక్రమంగా నిర్మిస్తున్న డబ్బాలు (దుకాణాలు) తొలగించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి సొతుకు ప్రవీణ్ కుమార్ అధికారులను డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ నాయకులు, ఆర్థికంగా ఉన్నవాళు అక్రమంగా డబ్బాలు వేసుకున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని ప్రవీణ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్, అరబోయిన వెంకటేష్, కాంతారావు, రాసపల్లి భద్రయ్య, మహేష్, కమలాకర్ పాల్గొన్నారు.



ఆర్ఎంపీ, పీఎంపీల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని రామకిష్టాపూర్ టీ గ్రామంలో శనివారం తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆర్ఎంపీ, పీఎంపీ నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. మండల అధ్యక్షునిగా సుంకరిపల్లి భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా పెంట రంజిత్ కుమార్, కోశాధికారిగా సోమ రమేష్ ఉపాధ్యక్షుడిగా జక్కే రాజేందర్, గౌరవ అధ్యక్షుడిగా గొల్లపల్లి రాజయ్య, సహాయ కార్యదర్శిగా ఎండి మక్బూల్, ముఖ్య సలహాదారుగా నరేంద్ర చారిలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి బాలరాజు, అధికార ప్రతినిధిగా చేపూరి రాజేందర్, ఉపాధ్యక్షులు చింతల కుమార్ యాదవ్, దొడ్ల అశోక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అకారణంగా ఓటుహక్కు తొలగింపు

ప్రశ్నించినందుకు దురుసుగా ప్రవర్తన

నవతెలంగాణ-మహాదేవపూర్

అకారణంగా తన ఓటు హక్కును తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తొలగించారని, ప్రశ్నించినందుకు తనపై దురుసుగా ప్రవర్తించారని మండలంలోని పల్గుల గ్రామానికి చెందిన రాగం విజయ ఆవేదన వ్యక్తం చేశారు. విజయ ఆమె భర్తతో ఏర్పడ్డ మనస్పర్థం వల్ల కొంతకాలంగా తల్లి గారి గ్రామం ఎల్కేశ్వరంలో ఉంటున్నట్టు పేర్కొంది. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో తన భర్త చెప్పిన పార్టీకి ఓటు వేయలేదనే కారణంతో భర్త ఫిర్యాదు మేరకు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఓటర్ జాబితా నుంచి తన ఓటు హక్కును తొలగించారని వెల్లడించారు. ఈ విషయమై తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి తన ఓటు హక్కును ఎలా తొలగిస్తారని ప్రశ్నించడంతో డిప్యూటీ తహసీల్దార్, కంప్యూటర్ ఆపరేటర్ సాయి తనను మహిళ అని చూడకుండా దురుసుగా ప్రవర్తించి ఎక్కడ ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకోపో అని నీ భర్త చనిపోయాడని దరఖాస్తు పెట్టుకుంటే అది కూడా ఇస్తామని చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరో చెప్పినంత మాత్రాన ఓటు హక్కును తొలగిస్తారా అని ప్రశ్నించారు. తన ఓటు హక్కును తొలగించడమే గాక తనపై దురుసుగా ప్రవర్తించిన డిప్యూటీ తహసీల్దార్, కంప్యూటర్ ఆపరేటర్ సాయిలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.







జాతరలో అధికారులు అందుబాటులో ఉండాలి

ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

చిలకలగుట్ట సందర్శన

ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష

నవతెలంగాణ-తాడ్వాయి

మేడారం జాతరలో అధికారులు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. శనివారం మేడారంలోని ఐటీడీఏ క్యాంప్ ఆఫీస్‌లో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతరలో సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మూత్రశాలలు, నీళ్ల సౌకర్యం నిరంతరం ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం చిలకల గుట్టను సందర్శించారు. జాతర సమయంలో చిలకల గుట్ట పరిసర ప్రాంతాల్లో రద్దీ, అమ్మవారిని తీసుకువచ్చే సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ సత్యపాల్‌రెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు, దేవాదాయ శాఖ అధికారి రాజేందర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్, పూజారులు సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, తహసీల్దార్ రవీందర్ ఉన్నారు.

సైన్స్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



మహాదేవపూర్ : ఈ నెల 28న జాతీయ సైన్స్ దినోత్సవాల సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్, కేజీబీవీ పాఠశాలలో నోడల్ ఆఫీసర్ మడక మధు పెయింటింగ్, కవిత్వం, పాటలు, ఉపన్యాస మండల స్థాయి పోటీలు నిర్వహించారు. తెలంగాణ శాస్త్ర సాంకేతిక మండలి, పర్యావరణ పరిరక్షణ, శిక్షణ పరిశోధన కేంద్రం హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు అన్ని విభాగాల్లో మొదటి స్థానం సాధించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బుచ్చిరెడ్డి, జిల్లా పరిషత్ బాలికల ప్రధానోపాధ్యాయులు సత్యం, ఉర్దూ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రకాష్ బాబు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిట్యాల : విద్యార్థులు ప్రతిభా పోటీల్లో జిల్లా స్థాయిలోరాణించాలని మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి అన్నారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్యాల లో నేషనల్ సైన్స్ డే సంబరాల సందర్భంగా, మండల స్థాయిలో విద్యార్థులకు చిత్రలేఖనం, వక్తత్వం, పాటలు, కవితల పలు విభాగాలలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంఈఓ అభినందించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి జూకల్ పీజీహెచ్ఎం జి కష్ణ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ హెచ్ఎం, శ్రీరామ్ రఘుపతి, ఉపాధ్యాయులు విజయలక్ష్మి కల్పన, రహీం పాషా, బొమ్మ రాజమౌళి, లక్ష్మి, స్వాతి, అనురాధ, సిరి, శంకర్, రామ్ నారాయణ, ఉస్మాన్ అలీ, సదయ్య,, నీలిమ తదితరులు పాల్గొన్నారు.



అక్రమంగా నిల్వ ఉంచిన గ్యాస్ సిలిండర్లు సీజ్

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రాగ్రామంలో రెడ్డి పురుషోత్తంరెడ్డి వద్ద నుంచి శనివారం అక్రమంగా నిల్వ ఉంచిన 85గ్యాస్ సిలిండర్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ములుగు డిప్యూటీ తాహసిల్దార్ ఎం నితీష్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఉదయం.8.30 గంటలకు విజిలెన్స్ అధికారులు పస్రా గ్రామంలోని పురుషోత్తం రెడ్డి తన రెడ్డి కాంప్లెక్స్‌లో అక్రమంగా నిల్వచేసిన (85) గ్యాస్ సిలిండర్లు పట్టుకొని ఇద్దరు సివిల్ సప్లయి అధికారుల సమక్షంలో సీజ్ చేసి క్రిమినల్ కేసు నమోదు చేసినట్టు తెలిపారు.ఈ దాడుల్లో కె రామచందర్, డీటీసీఎస్ ఏటూరునాగారం, వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ యూనిట్‌తో పాటు స్థానిక ఆర్ఐ రాజేందర్‌లు పాల్గొన్నారు.



'శ్రీ నారాయణ'లో వైట్ కలర్స్ డే వేడుకలు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హై స్కూల్లో శనివారం వైట్ కలర్స్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రపంచ శాంతిని పెంపొందించడానికి, మానవులందరి సమన్వయాన్ని పెంపొందించడానికి ఈ వేడుకలు జరుపుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ ఏ భానుచందర్ తెలిపారు. పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తెలుపు రంగు దుస్తులు ధరించారు. డ్రాయింగ్, పాటలు, ప్రపంచ శాంతి, సమగ్రతను వర్ణించే సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ.ప్రవంతి, డైరెక్టర్ ఎస్ రవి, ఉపాధ్యాయులు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

రేపు రమాబాయి అంబేద్కర్ జయంతి

మాజీ సర్పంచ్‌ల సన్మానోత్సవం

నవతెలంగాణ-మల్హర్ రావు

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సతీమణి మాత రమాబాయి అంబేద్కర్ 126వ జయంతిని ఈ నెల 11న నిర్వహించనున్నట్టు ఆల్ ఎంప్లాయిస్ సొసైటీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్, కాళేశ్వరం జోనల్ యూత్ అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ తెలిపారు. శనివారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అల్ ఎంప్లాయిస్ సొసైటీ ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు చేస్తున్న నేపథ్యంలో ఈ జయంతి ఉత్సవాలను, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్‌లు గ్రామాల్లో ఐదేళ్లుచేసిన సేవలకు గాను వారిని శాలువాలతో సన్మానోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈ ఉత్సవాలకు హాజరైన వారికి మాత రమాబాయి జీవిత చరిత్ర గ్రంథాలను ఉచితంగా అందజేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బండి సుధాకర్, కార్యదర్శి పీక కిరణ్, అధికారప్రతినిధి సునీల్ కుమార్, కాటారం మహిళ అధ్యక్షురాలు కొకదా రాజమ్మ, కాటారం ఏఈడబ్ల్యూఎస్ అధ్యక్షుడు బోడ బాపు, యూత్ కాటారం అధ్యక్షుడు కేశారపు నరేశ్, ఏఎస్‌యూ భూపాలపల్లి జిల్లా ప్రధమ కార్యదర్శి లింగమల్ల రంజిత్ పాల్గొన్నారు.



సొసైటీ చైర్మన్ ఎన్నిక

నవతెలంగాణ-గణపురం

గణపురం సొసైటీ చైర్మన్ గా కన్నెబోయిన కుమార్ యాదవ్ శనివారం ఎన్నికయ్యారు. గణపురం సొసైటీ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టగా శనివారం డీసీఓ శైలజ ఆధ్వర్యంలో సొసైటీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ పదవికి కన్నెబోయిన కుమార్ యాదవ్ నామినేషన్ వేశాడు. ఆయనకు పోటీ లేకపోవడంతో ఆయన చైర్మన్ ఎన్నిక సులువుగా అయింది. గణపురం సొసైటీ పరిధిలో 13మంది డైరెక్టర్లు ఉండగా డైరెక్టర్ మాజీ చైర్మన్ ఒక్కరు తప్ప అందరూ కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. వైస్ చైర్మన్‌గా ఉన్న సిరిగినేని బాబురావు మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్ర రెడ్డి తప్ప అందరూ హాజరు కావడం కోరం ఉండటంతో చైర్మన్‌గా కన్నబోయిన కుమార్ యాదవ్‌ను ఎన్నుకున్నట్లు డీసీఓ శైలజ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కావాటి రజిత రవీందర్, వైస్ ఎంపీపీ అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్, చెల్పూర్ సొసైటీ చైర్మన్ గండ్ర సత్యనారాయణరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు చోటేమియా నాయకులు ముత్యాల రాజయ్య కట్కూరి శ్రీనివాస్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ముత్యాల రాజయ్య శ్రీనివాసరావు ఉపేందర్ రావు మామిండ్ల మల్లికార్జున్ కష్ణ పున్నం తదితరులు పాల్గొన్నారు

మాజీ చైర్మన్ మతికి సంతాపం

గణపురం మాజీ చైర్మన్ రేగూరి సమ్మిరెడ్డి అనారోగ్యంతో మతి చెందగా సొసైటీ కార్యాలయంలో నూతన అధ్యక్షుడు కన్నె బోయిన కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో డైరెక్టర్లు, సిబ్బంది సంతాపం తెలిపారు.

సొసైటీ వైస్ చైర్మన్ రాజీనామా

గణపురం సొసైటీ వైస్ చైర్మన్‌గా ఉన్న సిరిగినేని బాబురావు శనివారం డైరెక్టర్ పదవి, వైస్ చైర్మన్‌కు రాజీనామా చేసినట్లు ప్రకటించారు. గతంలో టీఆర్ఎస్ పార్టీకి చెందిన సొసైటీ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టగా వైస్ చైర్మన్‌గా ఉన్న బాబురావు చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టారు. దీంతో డీసీఓ శైలజ శనివారం సొసైటీ అధ్యక్షుని ఎన్నిక నిర్వహించగా కన్నెబోయిన కుమార్ యాదవ్‌ను అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సొసైటీ చైర్మన్ పదవి తనకు ఇవ్వకుండా కుమార్‌కు ఇవ్వడంతో మనస్థాపం చెంది బాబురావు డైరెక్టర్ వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. ఆ రాజీనామా పత్రాన్ని డిసిఓ శైలజకు అందించినట్లు ఆయన తెలిపారు.



రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో వస్తువుల పంపిణీ

నవతెలంగాణ-వాజేడు

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు జిల్లా ఆధ్వర్యంలో వాజేడు మండలంలోని పెనుగోలుగుట్టలపై ఉన్న పేద ఆదివాసి గిరిజనులకు, పెనుగోలు కాలనీ లో నివాసం ఉంటున్న 52 కుటుంబాలకు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కిచెన్ కిట్స్, రగ్గులు, దోమ తెరలు, హైజిన్ కిట్స్ ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ అప్పయ్య మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవలు మారుమూల ప్రాంతాలకు విస్తరింపజేసి మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రెడ్‌క్రాస్ అందించిన వస్తువులను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంసీ మెంబర్ పసుపులేటి సతీష్ పాల్గొన్నారు.



విద్యార్థులకు అనీమియా పరీక్షలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని కర్లపల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో శనివారం 8, 9, 10వ తరగతి విద్యార్థులకు ములుగు జిల్లా కేంద్రం వైద్య బందం అనీమియ ముక్తి భారత్ టెస్టులు నిర్వహించారు. ఈటెస్టులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కల్తి. శ్రీనివాస్ , పాఠశాల ఏ.ఎన్, ఎం సమక్షంలో నిర్వహించారు. హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్న విద్యార్థులకు మాత్రలు అందజేశారు. వివిధ చర్మవ్యాధులు, హార్ట్ సమస్యలు, చెవి సమస్యలు, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల వివరాలు తీసుకుని తదుపరి వారికి చికిత్సకు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు, విద్యార్థులు, వైద్య బందం పాల్గొన్నారు.



లబ్ధిదారులకు నిధులు విడుదల చేయాలి

జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి

నవతెలంగాణ-మంగపేట

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం కింద ములుగు జిల్లాలో ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న చేతి వత్తి లబ్ధిదారులను గుర్తించి వారికి నిధులు త్వరగా విడుదల చేయాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి పరిశ్రమల శాఖ అధికారులను కోరారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఒకరోజు శిక్షణ, అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలిపారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అర్హులను గుర్తించి మొదటి విడతగా ఆర్థిక సాయం లక్ష రూపాయలు మంజూరు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నుండి ప్రతి లబ్ధిదారునికి రూ.15వేల విలువైనఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేయాలని కోరారు. పార్లమెంటు ఎన్నికల కోడ్‌కు ముందే అర్హులైన లబ్ధిదారులను గుర్తించి రాయితీతో కూడిన బ్యాంకు రుణాలు మంజూరు చేయించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం అవగాహణపై కషి చేసిన వికాస్ అగ్రి ఫౌండేషన్ సంస్థ తరఫున అధికారులు సాంబశివరెడ్డిని శాలువా పుష్పగుచ్ఛం జ్ఞాపికతో సన్మానించారు.

విద్యుత్ షాక్‌తో యువ రైతు మృతి

నవతెలంగాణ-మహాముత్తారం



జయశంకం భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం బోర్లగూడెంలో గండ్ర కిషన్‌రావు యువరైతు విద్యుత్ షాక్ తో మతి చెందాడు.గ్రామస్థుల కథనం ప్రకారం.. మతుడు తన వరిపొలానికి నీళ్లు పెట్టేందుకు వ్యవసాయ బావిలోని మోటారుకు విద్యుత్ కనెక్షన్ ఇస్తుండగా ప్రమాదవశాత్తు వైరు తగిలి షాక్‌కు గురై పొలంలోనే మతో చెందినట్లు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న మహాముత్తారం పోలీసులు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మహదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మేడారం తై బజార్‌ను ఆదివాసీలకు అప్పగించాలి

తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు పులుసు బాలకష్ణ

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

మేడారం జాతరలో కొనసాగే తై బజార్‌ను స్థానిక ఆదివాసులకు అప్పగించాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పులుసు బాలకష్ణ తెలిపారు. మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో బాలకష్ణతో పాటు సంఘం నాయకులు ఐటీడీఏ పీవోకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం కొమురం భీం విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాలకష్ణ మాట్లాడుతూ తాడ్వాయి ఎంపీఓ, మేడారం జీపీ సెక్రటరీపై చర్యలు తీసుకోవాలరి డిమాండ్ చేశారు. జాతరలో తై బజారుకు సంబంధించిన టెండర్ విధానం పూర్తి చేయకుండా ఎంపీఓ, జీపీ సెక్రటరీ డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
వరంగల్
ఆదివారం | ఫిబ్రవరి 11, 2024 | www.navatelangana.com

విద్యార్థులు క్రమ శిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి



విద్యార్థులు క్రమ శిక్షణ తో కూడిన విద్యను అలవర్చుకోవాలని ఎస్సీ డీడీఓ పి.భాగ్యలక్ష్మి, ఏఎస్ డబ్ల్యూఓ ఆర్.వెంకటరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గహంలో శనివారం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆల్ఇన్వన్ బుక్స్, మోడల్ పేపర్స్, ఎగ్జాం ప్యాడ్స్, స్టడీ మెటీరియల్స్ అందజేశారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ విద్య క్రమశిక్షణ గల అనేక అంశాల పై పలు సూచనలు చేశారు. ప్రతీ ఒక్కరూ కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్డబ్ల్యూఓ కంజర్ల రవికుమార్, హాస్టల్ సిబ్బంది సంతోష్, రాజు, సునీల్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ వివోఏను సన్మానించిన మహిళా సంఘాలు

నవతెలంగాణ-ఐనవోలు



ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా ఉత్తమ వివోఏ అవార్డు స్వీకరించిన కోదాటి మంజులను శనివారం అయినవోలు మండలంలోని పంతిని గ్రామంలో గల శ్రీరామ్ వివోలోని ఝాన్సీరాణి మహిళా సంఘం సభ్యులు పూలబోకే అందించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అంతేకాకుండా చిన్న సంఘాల సభ్యులు ఏకరూప దుస్తులను ధరించి రావడం ఉమ్మడి వరంగల్ జిల్లాకే తల మాణికంగా నిలిచారు అనడంలో ఎలాంటి సందేహం లేదు ఈ కార్యక్రమంలో ఆ సంఘాల లీడర్లు సింగారపు అనుష ఐలపాక రమ్యతో పాటు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం

నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను శనివారం బిజెపి రాష్ట్ర నాయకుడు వరంగల్ అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు ప్రజలకు వివరించారు. గావ్ చేలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం 37వ డివిజన్ బూడగజంగాల కాలనీలో ప్రదీప్‌రావు వివిధ వర్గాల ప్రజలతో పార్టీ బూత్ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో ఓబిసి మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్, 37వ డివిజన్ అధ్యక్షులు గోల రాజ్ కుమార్ నాయకులు మిరియాల అరుణ్, రమేష్, నిరంజన్, నాగరాజు, శంకర్, నరసింహ, సంపత్, రామకష్ణ, మల్లయ్య, ముఖేష్, కుమార్, రాకేష్, కేశవ్, నాగార్జున, పాషా, తదితరులు పాల్గొన్నారు.

మీటర్‌కు ఫోన్ నెంబర్ లింక్ చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గహ జ్యోతి పథకం అమలు కోసం విద్యుత్ వినియోగదారులు ఎలక్ట్రికల్ మీటర్ కు మీ ఫోన్ నెంబర్ లింక్ చేసుకోవాలని పర్వతగిరి, ఏనుగల్ ఏఈలు హరీశ్, రవిలు తెలిపారు. ఈ లింకు చేసుకోవడం వల్ల సంబంధిత వినియోగ దారులకు ఎలక్ట్రికల్ బిల్లు ఎప్పటికి అప్పుడు మెసేజ్ రావడంతో పాటు, ఎప్పుడైనా కరెంటు సమస్యలు వచ్చి సప్లయ్ అందనప్పుడు మీకు ముందుగా ఈ టైం నుండి ఈ టైం వరకు పవర్ కట్ ఉంటుంది అని మెసేజ్ వస్తుందని తెలిపారు.అలాగే వాడుకున్న ఎలక్ట్రికల్ బిల్లు ఎంత వచ్చిందో మెసేజ్ ద్వారా సులభంగా తెలుసుకోవచ్చని చెప్పారు.

ఇంకా తదుపరి బిల్లు చెల్లించిన యెడల బిల్లు కట్టినట్టు మెసేజ్ వస్తుందని తెలిపారు.విద్యుత్ వినియోగదారులు వెంటనే స్పందించి మీటర్ కు ఫోన్ నెంబర్ లింక్ చేసుకోవాలని కోరారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని వడ్లకొండలో శ్రీ రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కొరకు వడ్ల కొండ వాస్తవ్యులు సంపెల్లి సుభాషిణీ - సంపత్ రావు దంపతులు తమ వంతు సహాయంగా విరాళం రూ.50,116లుశనివారం ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

జపాన్‌లో హాస్పిటాలిటీ ఉద్యోగాలు ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) జపాన్‌లో హాస్పిటాలిటీ ఉద్యోగాలను అందిస్తుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. మల్లయ్య తెలిపారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఈనెల 12న ఉదయం 10 గంటలకు ఇన్స్టిట్యూట్ ఆఫ్‌హోటల్ మేనేజ్‌మెంట్, హైదరాబాద్ లో నిర్వహించ బడుతుంది. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ టామ్ కామ్ తెలంగాణ ప్రభుత్వంలోని కార్మిక ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ క్రింద రిజిస్టర్డ్ రిక్రూట్ మెంట్ ఏజెన్సీ తెలంగాణా నుండి అర్హత, నైపుణ్యం,సెమీస్కిల్ కార్మికులకు విదేశీ ప్లేస్‌మెంట్‌ను సులభతరం చేయడానికి కషి చేస్తున్నదని తెలిపారు. జపాన్‌లో హాస్పిటాలిటీ రంగానికి అధిక డిమాండ్ ఉందని ఈ ఉద్యోగాలు నెలకు రూ.1 లక్ష నుండి రూ.13 లక్షల వరకు ఆకర్షణీయమైన జీతం ప్యాకేజీతో వస్తాయని సురక్షితమైన,చట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా రిక్రూట్మెంట్ ప్రక్రియను సులభతరం చేయడంలో టామ్ కామ్ అభ్యర్థులకు సహాయం చేస్తుందన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హోటల్ మేనేజ్ మెంట్ లో డిప్లొమా ,డిగ్రీని కలిగి ఉండాలి, హోటల్ పరిశ్రమలో ఎఫ్‌బీ కిచెన్‌లో అనుభవం కలిగి ఉండాలి, 20 నుండి 27 ఏళ్ల వయస్సు ఉండాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు జపనీస్ భాషపై రెసిడెన్షియల్ శిక్షణ ,జపాన్లో పని చేయడానికి అవసరమైన వృత్తిపరమైన నైపుణ్యాలు అందించబడతాయని నమోదు చేసుకోవడానికి టామ్ కామ్ హెచ్ ఆర్ మేనేజర్ 81257514082 , hrm-tomcom-letf@telangana.gov.in, www.tomcom.telangana.gov.in సంప్రదించాలన్నారు.

ఆర్ఎస్పీ బయోపిక్‌ను ఆదరించాలి

నవతెలంగాణ-మహాముత్తారం

ఈ నెల 16న డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బయోగ్రఫీ విడుదల సందర్భంగా బయోపిక్‌ను మండల ప్రజలు ఆదరించాలని బీఎస్పీ మండల అధ్యక్షులు రామగిరి రాజు కోరారు. మన రాష్ట్రంలో ముఖ్యంగా బహుజనులకు అంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు రాజకీయ ఆలోచన లేకపోవడం వలన ఈ వర్గాల పిల్లలు చదువులో ఎదగలేక పోతున్నారు. అందుకే బహుజనులకు రాజ్యాధికారం వస్తే ప్రతి కుటుంబంలో నుంచి పిల్లలు డాక్టర్లు, ఇంజనీర్లు, ఐపీఎస్, ఐఏఎస్, ఇంకెన్నో ఉన్నతమైన చదువులను పొంది వాళ్ళ కుటుంబాలను బాగు చేసుకునే అవకాశం ఉందని చెప్పడానికే ఈ "ప్రవీణ్ కుమార్ ఐపీఎస్ బయోపిక్" విడుదల చేయనున్నారని తెలిపారు. ఈ చిత్రాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు.

హంతకులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-గణపురం

సింగోటం రాము ముదిరాజ్‌ను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఆకుల సుభాష్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 10మంది గుర్తు తెలియని వ్యక్తులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో కాపుకాసి హత్య చేయడం అమానుషమన్నారు.

పశువులకు వింత రోగాలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని రాపల్లి కోట గ్రామంలో ఆవులకు, ఎద్దులకు వింత రోగాలు సోకుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.వెంటనే పశువైద్యాధికారులు తమ గ్రామాన్ని సందర్శించి పశువులకు వైద్యం అందించాలని కోరారు.

అనారోగ్యంతో సొసైటీ మాజీ చైర్మన్ మృతి

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలం బసవరాజుపల్లి గ్రామానికి చెందిన ఘనపురం మాజీ సొసైటీ చైర్మన్ రేగూరి సమ్మిరెడ్డి అనారోగ్యంతో శనివారం ఉదయం మృతి చెందాడు. మృతుడు సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టి రైతులకు అహర్నిశలు సేవ చేశారు.

బీజేపీకి లోడే శ్రీనివాస్ రాజీనామా

నవతెలంగాణ-మంగపేట

బీజేపీ మండల శాఖ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు లోడే శ్రీనివాస్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీజేపీలో రెండేండ్ల పాటు ంండల అధ్యక్ష పదవిలో కొనసాగుతూ సేవలు అందించిన తాను కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల రాజీనామా చేసినట్లు తెలిపారు. తాను కేవలం మండల అధ్యక్ష పదవికి మాత్రమే రాజీనామా చేశానని పార్టీ సభ్యత్వానికి కాదని అన్నారు.

విద్యార్థి దశ నుండే క్రీడలపై మక్కువ పెంచుకోవాలి





నవతెలంగాణ-ధర్మసాగర్

విద్యార్థి దశ నుండి క్రీడలపై మక్కువ పెంచుకోవాలని జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్‌బాబు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర 9వజూనియర్ బాలుర సాఫ్ట్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమం ధర్మ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, సెంట్రల్ జోన్ డిసిపి ఎంఏ భారీ హాజరై ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని,ఈ పాఠశాలలో అర్హత కలిగి,అనుభవం గడించిన ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువు బోధించడం జరుగుతుందన్నారు. ఈ పాఠశాలలో విద్యతోపాటు ఆటపాటలను కూడా చెప్పడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాల మనుగడకు తమ వంతు సహకారాన్ని అందించాలి అన్నారు. అనంతరం విశిష్ట అతిథిగా హాజరైన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సెంట్రల్ జోన్ హనంకొండ ఎం ఏ భారీ మాట్లాడుతూ ,విద్యార్థుల క్రమశిక్షణకు సత్ప్రవర్తకు ,జట్టు భావన పెంపొందించుకునేందుకు, సరియైన కౌశలాలు అలవర్చుకునేందుకు క్రీడలు దోహదపడతాయి. ఇందుకోసం విద్యా ర్థులు పాఠశాల దశలోనే క్రీడల పట్ల మక్కువ పెంచుకొని తమకు నచ్చిన క్రీడలో ప్రావీణ్యం పొందాలని అన్నారు. సైబర్ నేరాలపై విద్యార్థులు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వాగత నత్యం, ప్రాథమిక పాఠశాల విద్యార్థుల దేశభక్తి నత్యం ఆహూతులను అలరించింది.ఈ క్రీడా పోటీలలో రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి 300కు పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో అజీజ్ ఖాన్, నవీన్ కుమార్, శోభన్ బాబు ,జడ్పిటిసి చాడ సరిత రెడ్డి ,మల్లికుదుర్ల మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, ధర్మసాగర్ ఎంపీటీసీ శోభా ,మాజీ ఉపసర్పంచ్ అరుణ ,హనుమకొండ జిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ బాధ్యులు రాజేందర్ సుమలత, ప్రసన్న, రమేష్ పాల్గొన్నారు.

వానరాల బెడదతో అన్నదాతల అవస్థలు



నవతెలంగాణ-నల్లబెల్లి

కోతుల గుంపు బెడదతో మొక్కజొన్న పంటలు ధ్వంసమైన సంఘటన మండల కేంద్రంలోని వరంగల్ రోడ్ శివారులోని మొక్కజొన్న చేన్లలో శనివారం చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన కొత్తపెల్లి రమణాచారి తన ఎకరం వ్యవసాయ భూమిలో మొక్కజొన్న పంటను సాగు చేస్తున్నాడు. మొక్కజొన్న చేను గింజల దశకు చేరగానే గుంపులు గుంపులుగా కోతుల మందులు చైన్లపై దాడి చేయడంతో మొక్కజొన్న కంకులు విరిగి పూర్తిగా నేలరాలిపోయాయి మరో రెండు వారాలలో చేతికి అందే పంట కోతులు ధ్వంసం చేయడంతో రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. మండల కేంద్రంలో వీధి వీధికి గుంపులుగా కోతులు చేరి ఆడవారిని, పిల్లలను భయపట్టిస్తూ ఇండ్లలోకి చొరబడి గాయాలు చేస్తూ చేతికి ఏది అందుకే అవి పట్టుకొని వెళ్ళిపోతున్నాయి.గత సంవత్సరం కోతుల బెడదను తట్టుకోలేక గ్రామస్తులు అధికారులకు తెలుపగా కోతులు పట్టేవారు వచ్చి కోతులను పట్టుకొని అడవిలో వదిలేసామని తెలిపారు. అవి తిరిగి వారం పది రోజుల్లో మళ్లీ అదే గ్రామానికి చేరుకొని బీభత్సాన్ని సష్టిస్తున్నాయి ఇప్పటికైనా అధికారులు కోతుల బెడద లేకుండా శాశ్వతమైన పరిష్కారాలను చూడాలని, కోతులను చాలా దూరంలో అడవిలో వదిలి పెట్టాలని మండలంలోని ప్రజలు కోరుకుంటున్నారు.

ఐకమత్యంతోనే సమస్యల పరిష్కారం : టీబీఆర్‌కేఎస్



నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ భవన రంగుల కార్మిక సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా పెయింటింగ్ యూనియన్ అధ్యక్షులు ఎం.డి. గౌస్, సయ్యద్ సాధిక్ ఆధ్వర్యంలో గురువారం హన్మకొండ బాలసముద్రంలోని ఏకశిల పార్కులో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలను చెందిన పెయింటింగ్ సభ్యులు, అధ్యక్షులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెయింటింగ్ కార్మికుల కూలీ రేట్ల గురించి చర్చించడం జరిగింది. రేట్లు నిర్ణయించిన తర్వాత ప్రతీ షాప్ దగ్గర పోస్టర్లు అంటించడం జరుగుతుందని నిర్ణయించారు. కార్మికులు అందరూ సమయపాలన పాటించాలని కోరడం జరిగింది. ఇతర రాష్ట్రాలు యూపీ, బీహార్, మధ్యప్రదేశ్ నుండి వచ్చిన కార్మికులను ఎలా అదుపుచేయాలో చర్చించడం జరిగింది. వారు తక్కువ రేట్లకు పని మాట్లాడి మధ్యలో వదలి వెలుతున్నారన్నారు. ఆ పనిని మనం తీసుకుంటే అంత రేట్లకు ఇవ్వడం లేదని తెలిపారు. అందరూ ఐకమత్యంగా ఉంటేనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని, కావున తిరిగి ఫిబ్రవరి 29న మరల సమావేశం ఉంటుందని, నేడు జరిగిన సమావేశానికి రాని అధ్యక్షులు ఫిబ్రవరి 29 న జరిగు సమావేశానికి తప్పకుండా హాజరు కావాలని, కార్మికులు కూడా ఈ సమావేశానికి ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు జి. ఎల్లేష్, బి.రాజు, ఈ. సతీష్, హఫీజ్, షఫ్రిక్, సదానందం, అనిల్, ప్రశాంత్, పట్టాభి, యాకుబ్, మహేష్, గౌస్, రఘు, ఫసీ అహ్మద్, ఎం.డి.ఖదీర్, యాసీన్, ఇమ్రాన్, అఫ్సర్, ఇజాజ్ తదితరులు పాల్గొన్నారు.

10 మంది సీఐలు, 9 మంది ఎస్సైల బదిలీలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో 9 మంది ఇన్స్పెక్టర్లు, 10 మంది సబ్ ఇన్స్పెక్టర్లను బదిలీ చేస్తూ వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు.

ఇన్స్పెక్టర్	ప్రస్తుతం	బదిలీఅయిన ప్రాంతం
ఎస్ వాసుదేవరావు		ఎస్‌హెచ్ఓ సుబేదారి
ఎంఎ షుకూర్	ఎస్‌హెచ్ఓ, సుబేదారి	సిసిఆర్‌బి వరంగల్
బి. రాజ్‌గోపాల్		ఎస్‌హెచ్ఓ పర్వతగిరి
సిహెచ్. శ్రీధర్		ఎస్‌హెచ్ఓ కెయు
పి. రంజిత్‌రావు		ఎస్‌హెచ్ఓ శాయంపేట
డి. మల్లేష్		మల్టీజోన్ ఐజీ ఆఫీస్ హైద్రాబాద్
జి. మహేందర్‌రెడ్డి	విఆర్, వరంగల్	ఎస్‌హెచ్ఓ పాలకుర్తి
పి. దయాకర్		టాస్క్‌ఫోర్స్, వరంగల్
ఎ. రాంబాబు	టాస్క్‌ఫోర్స్, వరంగల్	మల్టీజోన్, ఐజి ఆఫీసు హైద్రాబాద్

సబ్‌ఇన్స్పెక్టర్	ప్రస్తుతం	బదిలీఅయిన ప్రాంతం
ఎస్. చెన్నకేశవులు	హన్మకొండ	ఎస్‌హెచ్ఓ దేవరుప్పుల
కె. శ్రవణ్‌కుమార్	ఎస్‌హెచ్ఓ దేవరుప్పుల	విఆర్ వరంగల్
సాయిప్రసన్నకుమార్	ఇంతేజార్‌గంజ్	ఎస్‌హెచ్ఓ పాలకుర్తి
టి. శ్రీకాంత్	ఎస్‌హెచ్ఓ పాలకుర్తి	విఆర్ వరంగల్
వడ్డే సందీప్	హన్మకొండ పిఎస్	ఎస్‌హెచ్ఓ రాయపర్తి
డి. విజయ్‌కుమార్	ఎస్‌హెచ్ఓ రాయపర్తి	వీఆర్ వరంగల్
అయ్యాల శ్వేత	గీసుగొండ పిఎస్	ఎస్‌హెచ్ఓ తరిగొప్పుల
డి. నరేష్	ఎస్‌హెచ్ఓ తరిగొప్పుల	విఆర్ వరంగల్
బి. హరికుమార్	స్టేషన్‌ఘన్‌పూర్ పిఎస్	సిపిటిసి వరంగల్
బి. రవీందర్	పరకాల	విఆర్ వరంగల్

స్నేహితుని కుటుంబానికి చేయూత



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని నేరేడుపల్లి గ్రామానికి చెందిన ఎండి సల్మాన్ ఇటీవల కటాక్షపూర్ హైవే రోడ్డుపై వెళ్తూ రోడ్డు ప్రమాదంలో మరణించాడు. సల్మాన్ తో పాటు కలిసి మెలిసి తిరిగిన స్నేహితులు, ఆత్మీయ మిత్రులు 32 మంది కలిసి శనివారం బాధిత కుటుంబాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. క్వింటాల్ బియ్యం రూ.10వేల నగదు ఆర్థిక సహాయాన్ని అందించి తమ దాతత్వాన్ని చాటుకున్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ-కమలాపూర్

మండలంలోని గూడూరు గ్రామంలో రమాకాంత్ (నాని) స్మారకార్థం ఆర్‌కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ను శనివారం తహశీల్దార్ మాధవి ప్రారంభించారు. గూడూరుకు చెందిన కుమ్మరి పద్మ- శీనివాస్‌ల కుమారుడు రమాకాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా శ్రీకాంత్, శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో ఆర్‌కె.ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహిం చారు. క్రికెట్ గవర్నమెంట్ ప్రారంభోత్సవానికి మండల తహసిల్దార్ మాధవి, ఎంపీటీసీ లక్ష్మీ రవీందర్, కార్యదర్శి వినీల్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంకతి సాంబ య్య, మాజీ ఉపసర్పంచ్ పాక కుమారస్వామి, కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ అర్చన, క్రీడాకారులు రమాకాంత్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించా రు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు లక్ష్మణ్, రాజేందర్, రాజు, కుమార్, దేవేందర్, కృష్ణ, ప్రశాంత్, పున్నం, సందీప్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

జాడలేని వ్యవసాయ అధికారులు..?

- తెగుళ్లతో ఇబ్బందులు పడుతున్న వరి రైతు
- అధిక ధరలకు యూరియా అమ్ముతున్న ప్రైవేట్ వ్యాపారులు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఈ సంవత్సరం రబీ సీజన్లో వరి రైతుకు ఎప్పుడు లేని తెగుళ్లతో ఇబ్బందులు పడుతున్న వ్యవసాయ అధికారులు నిరంతరం గ్రామాల్లో పర్యవేక్షించాల్సి ఉన్నా ఎ వరు పట్టించు కోవడంలేదని రైతులు గ్రామాల్లోని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుపుతున్నారు. ఈ సంవత్సరం రబీ సీజన్లో వేసిన వరి పంటకు వేసిన 15 రోజు ల్లోనే ఎర్ర తెంపు తెగులు, పురుగు రావడంతో పంట కోలుకోలేని స్థితిలో ఏర్పడి వరి చనిపోతుందని గ్రామాల్లోని రైతులు తెలుపుతున్నారు. వివరాల్లోకి వెళితే మహబూ బాబాద్ జిల్లాలో 12 వేల ఎకరాల్లో వరి సాగు కాగా డిసెంబర్ నెలలో వేసిన రైతు లకు తెగులు తక్కువగా రావడంతో పంట పెరుగుతుంది. కానీ జనవరి నెలలో వేసిన వరి నాటు తెగులు గురి కావడంతో పంట కోలకోలేని పరిస్థితిలో ఉంది. నివార ణ చర్యల కోసం రైతులకు సూచనలు ఇవ్వాల్సిన వ్యవసాయ అధికారులు జాడా లే కుండా పోయింది. దీంతో రైతులు ప్రైవేట్ వ్యాపారస్తులు చెప్పిన మందులను పిచి కారి చేస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారు. నివారణ చర్యలు చేపట్టి రైతులకు ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామాల్లోని రైతులు కోరుతున్నారు. నిరంతరం పంటలను పర్యవే క్షించాల్సిన అధికారులు నెల నెల ప్రభుత్వం ఇచ్చే జీతాలు తీసుకుంటూ రైతు వేదిక ల వద్ద ఒక గంట సేపు కాలం గడిపి ఇంటికి వెళ్తున్నారు. గ్రామాల్లోని ఒకరిద్దరు రైతులను కలుస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతూ మేము డ్యూటీ చే స్తున్నామని ప్రభుత్వానికి తెలియజేస్తున్నారు. గ్రామాల్లో కనీసం రోజు పంట పొలా లను పైరులను పర్యవేక్షించి రైతులను కలిసి పంటలపై సూచనలు, సలహాలు ఇ వ్వాల్సి అవసరం ఎంతైనా ఉంది.

తిష్ట వేసిన మండల వ్యవసాయ అధికారులు..?

జిల్లాలో మండలానికి వ్యవసాయ అధికారి ఉండగా గత 15 నుండి 20 సంవ త్సరాలుగా ఓకే మండలంలో పనిచేస్తూ ఇన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం బదిలీలు చేయక గ్రామాల్లోని నాయకులను మంచిగా చేసుకుంటూ వ్యాపారస్తులు ఇచ్చే మా మూళ్లకు అలవాటుపడుతూ ఏ ఒక్క వ్యాపారస్తులపై చర్యలు తీసుకోకుండా అధిక ధరలకు యూరియా అమ్ముతున్న పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ఫర్టిలైజర్ వ్యాపారస్తులు ఒక యూరియా బస్తా 320 నుంచి 300 రూపా యల వరకు అమ్ముతున్న పట్టించుకోవడంలేదని రైతులు తెలుపుతున్నారు. యూ రియాకు బదులు ఏదైనా పురుగుమందులు కొంటేనే యూరియా ఇస్తామని లింకు పెడుతూ రైతులను నట్టేట ముంచుతున్నారు.

ప్రభుత్వరంగ సంస్థలైన సహకార సొ సైటీలకు యూరియా ఇవ్వకుండా ప్రైవేటు వ్యాపారస్తులకు ఇస్తూ డ్యామేజ్ అయిన బస్తాలను సహకార సొసైటీలకు ఇస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని సొసైటీలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పర్యవేక్షించి ఈ ప్రభుత్వంలో నైనా రైతులకు న్యాయం జరగాలని రైతులు కోరుతున్నారు.



వ్యవసాయ అధికారులు నిరంతరం పంట పొలాలను పరిశీలించాలి : గాండ్ల సుధాకర్ రైతు రామన్నగూడెం



గ్రామాల్లోని రైతులకు సూచనలు సలహాలు ఇస్తూ పెట్టుబడి తగ్గిస్తూ సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పిస్తూ అధిక దిగుబడులు రావడానికి రైతులకు అవగాహన కల్పించాల్సిన అధికారులు గ్రామాల్లో పర్యవేక్షించకపోవడంతో పాటు ఏ మందులు పిచికారి చేయాలి..? ఏ పంటలు వేసుకోవాలి..? అని చెప్పే అధికారులు లేకపోవడం చాలా బాధాకరం. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు పరిశీలించి అధికారులను బదిలీలు చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే 15 నుండి 20 సంవత్సరాలుగా ఓకే మండలంలో పనిచేస్తున్నారు.

తహశీల్దార్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన సుధాకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట



ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందించేందుకు అధికారులు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి గడప సుధాకర్ అన్నారు. శని వారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యా లయంలో తహసీల్దార్ సజన్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లాబీసీ సెల్ ప్రధా న కార్యదర్శి కాసార్ల రాంబాబు, చల్వాయి గ్రామ కమిటీ కార్యదర్శి కందాల వెంకన్న, నాయకులు చుక్క కొమురయ్య, గజ్జల రాజేష్ పాల్గొన్నారు.

రెవెన్యూ శాఖలో పలువురు అధికారుల బదిలీ

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పోస్టింగ్ కొరకు వెయిటింగ్ లో ఉన్న స్పెషల్ గ్రేడ్ డెప్యూటీ కలెక్టర్ కే ఆదిలక్ష్మి ను అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ వరంగల్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా త్వరలో జరగనున్న లోకసభ ఎన్నికల దృష్ట్యా వరంగల్ కలెక్టరేట్లో తహసీల్దార్ కేడర్లో పనిచేస్తున్న ఇద్దరు పర్యవేక్షకులు జగదీశ్వర్ భద్రాద్రి జిల్లాకు, సదానందం ములుగు జిల్లాకు బదిలీ కాగా, ఇద్దరు తహశీల్దార్లు మంజుల జయశంకర్ భూపాలపల్లి నుండి వరంగల్ జిల్లా కు,చంద్రశేఖర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి వరంగల్ జిల్లాకు బదిలీ అయ్యారు. నాయబ్ తహసల్దార్ క్యాడర్ లో వరంగల్ జిల్లా నుండి ఇద్దరు డిటి లు రాజ్ కుమార్ నర్సంపేట నుండి హన్మకొండ జిల్లాకు, సూర్య , రాయపర్తి నుండి హన్మకొండ జిల్లాకు బదిలీ కాగా హన్మకొండ నుండి సుమన్ డిటి వరంగల్ జిల్లాకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.